కర్నాటక ప్రభుత్వం

# తెలుగు మంజరి

## Telugu Manjari

ప్రథమ భాష – తెలుగు

**Telugu First Language**

# 5

ఐదవ తరగతి

పరిష్కృత ప్రతి

**(Revised)**

©KTBS
Not to be republished

**KARNATAKA TEXT BOOK SOCIETY (R)**
100 Feet Ring Road, Banashankari 3rd stage,
Bengaluru-560 085

# PREFACE

The Textbook Society, Karnataka has been engaged in producing new textbooks according to the new syllabi prepared which in turn are designed based on NCF – 2005 since June 2010. Textbooks are prepared in 11 languages; seven of them serve as the media of instruction. From standard 1 to 4 there is the EVS and 5th to 10th there are three core subjects namely mathematics, science and social science.

NCF – 2005 has a number of special features and they are:

- Connecting knowledge to life activities
- Learning to shift from rote methods
- Enriching the curriculum beyond textbooks
- Learning experiences for the construction of knowledge
- Making examinations flexible and integrating them with classroom experiences
- Caring concerns within the democratic policy of the country
- Make education relevant to the present and future needs.
- Softening the subject boundaries integrated knowledge and the joy of learning.
- The child is the constructor of knowledge

The new books are produced based on three fundamental approaches namely.

Constructive approach, Spiral Approach and Integrated approach

The learner is encouraged to think, engage in activities, masters skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand they help the learner in the total development of his/her personality, thus help him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country India.

Language textbooks are designed to help learners master communicative competencies, excellent comprehension, meaningful expression and efficient reference skills.

English is studied by most students as the second language. Teachers have to keep in mind the three fundamental approaches based on which the readers have been designed and adapt their teaching methods and help learners master language skills and competencies and help them become excellent users of English.

Schools in Karnataka offer seven languages as media of instruction and eight as first languages and ten languages are offered as third language. The objective is to help the learners to use these languages efficiently at the communicative level. It is hoped that at least a cross section of learners achieve competencies to use these languages at the creative level.

Teachers are expected to adapt their teaching methods not to make these textbooks just feed materials for examina- tions, but help learners master language competencies such as communication, comprehension, expression in writing and necessary reference skills.

The Textbook Society expresses grateful thanks to the chairpersons, writers, scrutinisers, artists, staff of DIETs and CTEs and the members of the Editorial Board and printers in helping the Text Book Society in producing these textbooks.


**Prof. G S Mudambadithaya**
Coordinator
Curriculum Revision and Textbook Preparation
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

**Sri Nagendra Kumar**
Managing Director
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka.


©KTBS Not to be republished

# ముందుమాట

జాతీయ పాఠ్య ప్రణాళిక చట్టం 2005 లోని సూచనలకు అనుగుణంగా కర్ణాటక రాష్ట్రప్రభుత్వం, కర్నాటక రాష్ట్ర పాఠ్య ప్రణాళికను పరిష్కరించింది. దీనిని అవగాహన చేసుకొని తదనుగుణంగా పాఠ్యాంశాలను ఎంపిక చేసుకొని 5వ తరగతి ప్రథమ భాష తెలుగు పాఠ్య పుస్తకాన్ని తయారు చేయడం జరిగింది.

ప్రతిపాఠం భాషా కౌశల్యాలను ఆధారంగా చేసుకొని రూపొందించబడింది. సామర్థ్యాలకు అనుగుణంగా ఆయా పాఠాలను రాసిన రచయితల పేర్ల పరిచయంతోపాటు అవసరమైన పూర్వాపర వివరణ, కొత్త పదాలకు అర్థాలు, భాషాభ్యసనాలను చేర్చడం ద్వారా నిర్దిష్ట పాఠ్యాంశాన్ని సమర్థవంతంగా గ్రహించడానికి అనుకూలంగా కూర్చబడింది. పదసంపదను అభివృద్ధిచేసే ఉద్దేశంతో పదాల పట్టిక వర్ణక్రమంలో ఇవ్వబడింది. పరిసరం మరియు నైతికవిలువల అవగాహనకై విశేషప్రాధాన్యం ఇవ్వబడింది. ఆధునికతతోపాటు, మూలసాహిత్యంలోని సొగసును నిలుపుకొంటూ, శ్రేణి మరియు శైలీకృత అభ్యసనానికి అనుగుణంగా తయారు చేయబడింది. సమాజంలో శాంతికి భంగం కలుగకుండా ఉండేవిధంగా ఈ పాఠ్యవస్తు రచనలో విశేషమైన జాగరూకత వహించడమైంది. జాతీయ విలువలకు, జాతీయ భావసమైక్యతకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశాలుగా తీసుకోవడం జరిగింది.

ఈ పాఠ్యపుస్తకం విద్యార్థుల్లో భాషాసాహిత్యాలమీద అవగాహనను, ఆసక్తిని కల్గిస్తుందని మా విశ్వాసం. ఈ మా కృషిని అధ్యాపకులు సహృదయతతో స్వీకరించాల్సిందిగా కోరుతూ, విలువైన సలహాలను ఆహ్వానిస్తున్నాం.

ఈ పాఠ్యపుస్తకాన్ని రచించడంలో సహకారాన్ని అందించిన రచనా సమితి సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఈ పాఠ్యపుస్తక రచనాసమితి వారికి, తమ సహాయ సహకారాలను అందించిన కర్నాటక పాఠ్యపుస్తక సంఘం(రి) సంయోజకులకు, వ్యవస్థాపక నిర్దేశకులకు, ఉపనిర్దేశకులకు, సహాయక నిర్దేశకులకు కృతజ్ఞతాంజలులు.

**అచార్య జి. ఎస్. మోహన్**
అధ్యక్షులు
పాఠ్యపుస్తక రచనాసమితి

©KTBS Not to be republished

## Text Book Committee

| | | |
|---|---|---|
| **Chairman** | : | **Dr. G.S. Mohan,** Professor & chairman (Retd), Dept. of Telugu, Bengaluru University, Bengaluru-62. |
| **Members** | : | **Sri. T. Anandeswararao,** Head Master, Govt. Telugu Higher Primary School , Jeevanahalli, Cox Town, Bengaluru - 560005. |
| | | **Sri. R. Chennakeshavulu,** Asst. Master, Govt. Higher Primary School, Kambali Bazar, Ballari. |
| | | **Sri. T. Venkataramana,** Asst. Master, Govt. Higher Primary School, Doddaballapur, Bengaluru Rural. |
| | | **Smt. K.S. Subbamma,** Asst. Mistres, Telugu Higher Primary School, H.A.L. Vimanapuram, Bengaluru- 560017 |
| **Scrutiniser** | : | **Dr. Diwakarla Rajeswari,** Retd. Telugu Lecturer, Govt. Arts College, Bengaluru -560 001 |
| **Artist** | : | **Sri T. Srinivasa Murthy,** Drawing Teacher, Govt. High School, Bagepalli. |
| **Chief Co-ordinator** | : | **Prof. G.S.Mudambadithaya,** Curriculum Revision and Text book preparation, Text Book Society, Bengaluru- 560 085 |
| **Chief Advisors** | : | **Sri. Nagendra Kumar,** Managing Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85. |
| | : | **Smt. C. Nagamani,** Deputy Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85. |
| **Programme Co-ordinator** | : | **Smt. Asharani. N,** A.D.P.I, Karnataka Text Book Society(R.), Bengaluru -85. |

©KTBS Not to be republished

# ಪರಿಷ್ಕರಣೆ ಕುರಿತು

ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಬಗ್ಗೆ ಪ್ರಕಟಗೊಂಡ ಸಾರ್ವಜನಿಕ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಗಮನಿಸಿ ಮಾನ್ಯ ಮುಖ್ಯಮಂತ್ರಿಯವರೂ ಅರ್ಥಸಚಿವರೂ ಆಗಿರುವ ಶ್ರೀ ಸಿದ್ದರಾಮಯ್ಯನವರು ತಮ್ಮ 2014–15 ರ ಬಜೆಟ್‌ನಲ್ಲಿ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ರಚಿಸುವ ಘೋಷಣೆ ಮಾಡಿದರು. ತಜ್ಞರು ಅನುಸರಿಸಬೇಕಾದ ಮೂಲ ಆಶಯವನ್ನು ಹೀಗೆ ಹೇಳಿದರು: "ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯ, ನೈತಿಕಮೌಲ್ಯಗಳು, ವ್ಯಕ್ತಿತ್ವವಿಕಸನ, ವೈಜ್ಞಾನಿಕ ಮತ್ತು ವೈಚಾರಿಕ ಮನೋಭಾವ, ಜಾತ್ಯತೀತತೆ ಮತ್ತು ರಾಷ್ಟ್ರಿಯ ಬದ್ಧತೆಗಳಿಗೆ ಅನುವಾಗುವಂತೆ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ಪುನರ್ ರಚಿಸಲಾಗುವುದು" – ಇದು ಬಜೆಟ್ ಭಾಷಣದಲ್ಲಿ ಸಾದರಪಡಿಸಿದ ಆಶಯ.

ಆನಂತರ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆಯು ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯವರೆಗಿನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಪರಿಷ್ಕರಣೆಗಾಗಿ 27 ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ದಿನಾಂಕ: 24.11.2014 ರಂದು ಆದೇಶಹೊರಡಿಸಿತು. ಈ ಸಮಿತಿಗಳು ವಿಷಯವಾರು ಮತ್ತು ತರಗತಿವಾರು ಮಾನದಂಡಕ್ಕನುಗುಣವಾಗಿ ರಚಿತವಾದವು. ವಿವಿಧ ಪಠ್ಯವಿಷಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರು, ಅಧ್ಯಾಪಕರು ಈ ಸಮಿತಿಗಳಲ್ಲಿದ್ದಾರೆ. ಈಗಾಗಲೇ ಲಿಖಿತವಾಗಿ ಬಂದಿರುವ ಅನೇಕ ಆಕ್ಷೇಪಗಳು ಮತ್ತು ವಿಶ್ಲೇಷಣೆಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಿ, ತಪ್ಪು ಒಪ್ಪುಗಳ ಬಗ್ಗೆ ನಿರ್ಣಯಿಸಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ ಹೊಣೆಹೊತ್ತ ಈ ಸಮಿತಿಗಳಿಗೆ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪಠ್ಯವಸ್ತುವನ್ನು ಪರಿಷ್ಕರಿಸಿ ನಂತರ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು 24.11.2014ರ ಆದೇಶದಲ್ಲೇ ನೀಡಲಾಗಿತ್ತು. ಆನಂತರ 19.09.2015 ರಂದು ಹೊಸ ಆದೇಶ ಹೊರಡಿಸಿ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪುನರ್ ರಚಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು ನೀಡಲಾಯಿತು. ಹೀಗೆ ಸಮಗ್ರ ಪರಿಷ್ಕರಣೆಗೊಂಡ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು 2016–17 ರ ಬದಲು 2017–18ನೇ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಜಾರಿಗೊಳಿಸಲಾಗುವುದೆಂದು ಇದೇ ಆದೇಶದಲ್ಲಿ ತಿಳಿಸಲಾಯಿತು.

ಅನೇಕ ವ್ಯಕ್ತಿಗಳೂ ಸಂಘಟನೆಗಳೂ ಸ್ವಯಂಪ್ರೇರಿತರಾಗಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಮಾಹಿತಿದೋಷ, ಆಶಯದೋಷಗಳನ್ನು ಪಟ್ಟಿಮಾಡಿ ಶಿಕ್ಷಣ ಸಚಿವರಿಗೆ, ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘಕ್ಕೆ ಕಳುಹಿಸಿದ್ದರು. ಅವುಗಳ ಪರಿಶೀಲನೆಮಾಡಿದ್ದಲ್ಲದೆ, ಸಮಿತಿಗಳಾಚೆಗೆ ಅನೇಕ ಸಂವಾದಗಳನ್ನು ಏರ್ಪಡಿಸಿ ವಿಚಾರ ವಿನಿಮಯ ಮಾಡಿಕೊಂಡಿದ್ದೇವೆ. ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರೌಢಶಾಲಾ ಅಧ್ಯಾಪಕರ ಸಂಘಗಳ ಜೊತೆ ಚರ್ಚಿಸಿದ್ದಲ್ಲದೆ ಪ್ರಶ್ನಾವಳಿ ಸಿದ್ಧಪಡಿಸಿ ಅಧ್ಯಾಪಕರಿಗೆ ಕಳಿಸಿ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ. ಅಧ್ಯಾಪಕರು, ವಿಷಯಪರಿವೀಕ್ಷಕರು ಮತ್ತು ಡಯಟ್ ಪ್ರಾಂಶುಪಾಲರ ಪ್ರತ್ಯೇಕ ಸಭೆಗಳನ್ನು ನಡೆಸಿ ವಿಶ್ಲೇಷಣಾತ್ಮಕ ಅಭಿಮತಗಳನ್ನು ಪಡೆಯಲಾಗಿದೆ. ವಿಜ್ಞಾನ, ಸಮಾಜವಿಜ್ಞಾನ, ಗಣಿತ, ಭಾಷೆ ಸಾಹಿತ್ಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರಿಗೆ ಮೊದಲೇ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಕಳುಹಿಸಿ ಆನಂತರ ಸಭೆ ನಡೆಸಿ ಚರ್ಚಿಸಲಾಗಿದೆ. ಮಹಿಳಾ ಸಂಘಟನೆ ಹಾಗೂ ವಿಜ್ಞಾನ ಸಂಬಂಧಿ ಸಂಸ್ಥೆಗಳನ್ನು ಆಹ್ವಾನಿಸಿ ಚಿಂತನೆ ನಡೆಸಲಾಗಿದೆ. ಹೀಗೆ ಎಲ್ಲಾ ಮೂಲಗಳಿಂದ ಪಡೆದ ಅರಿವಿನ ಆಧಾರದ ಮೇಲೆ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಅಗತ್ಯವಿದ್ದಕಡೆ ಪರಿಷ್ಕರಿಸಲಾಗಿದೆ.

©KTBS Not to be republished

ಬಹುಮುಖ್ಯವಾದ ಇನ್ನೊಂದು ಸಂಗತಿಯನ್ನು ಇಲ್ಲಿ ಹೇಳಬೇಕು. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ (N.C.E.R.T) ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ತೌಲನಿಕವಾಗಿ ಅಧ್ಯಯನ ಮಾಡಿ ಸಲಹೆಗಳನ್ನು ನೀಡಲು ವಿಜ್ಞಾನ, ಗಣಿತ ಮತ್ತು ಸಮಾಜವಿಜ್ಞಾನಕ್ಕೆ ಸಂಬಂಧಿಸಿದಂತೆ ತಜ್ಞರ ಮೂರು ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಲಾಯಿತು. ಈ ಸಮಿತಿಗಳು ನೀಡಿದ ತೌಲನಿಕ ವಿಶ್ಲೇಷಣೆ ಮತ್ತು ಸಲಹೆಗಳನ್ನು ಆಧರಿಸಿ ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟವನ್ನು ಹೆಚ್ಚಿಸಲಾಗಿದೆ. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಿಗಿಂತ ನಮ್ಮ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟ ಕಡಿಮೆಯಾಗದಂತೆ ಕಾಯ್ದುಕೊಳ್ಳಲಾಗಿದೆ. ಜೊತೆಗೆ ಆಂಧ್ರ, ತಮಿಳುನಾಡು, ಮಹಾರಾಷ್ಟ್ರಗಳ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ನಮ್ಮ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಲಾಗಿದೆ.

ಇನ್ನೊಂದು ಸ್ಪಷ್ಟನೆಯನ್ನು ನೀಡಲು ಬಯಸುತ್ತೇನೆ. ನಮ್ಮ ಸಮಿತಿಗಳು ಮಾಡಿರುವುದು ಪರಿಷ್ಕರಣೆಯೇ ಹೊರತು ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸಮಗ್ರ ರಚನೆಯಲ್ಲ. ಆದ್ದರಿಂದ ಈಗಾಗಲೇ ರಚಿತವಾಗಿರುವ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸ್ವರೂಪಕ್ಕೆ ಎಲ್ಲಿಯೂ ಧಕ್ಕೆಯುಂಟುಮಾಡಿಲ್ಲ. ಲಿಂಗತ್ವ ಸಮಾನತೆ, ಪ್ರಾದೇಶಿಕ ಪ್ರಾತಿನಿಧ್ಯ, ರಾಷ್ಟ್ರೀಯ ಸಮಗ್ರತೆ, ಸಮಾನತೆ, ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯಗಳ ಹಿನ್ನೆಲೆಯಲ್ಲಿ ಕೆಲವು ಪರಿಷ್ಕರಣೆಗಳು ನಡೆದಿವೆ. ಹೀಗೆ ಪರಿಷ್ಕರಿಸುವಾಗ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟು ಮತ್ತು ರಾಜ್ಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟುಗಳನ್ನು ಮೀರಿಲ್ಲವೆಂದು ತಿಳಿಸಬಯಸುತ್ತೇನೆ: ಜೊತೆಗೆ ನಮ್ಮ ಸಂವಿಧಾನದ ಆಶಯಗಳನ್ನು ಅನುಸರಿಸಲಾಗಿದೆ. ಸಮಿತಿಗಳು ಮಾಡಿದ ಪರಿಷ್ಕರಣೆಯನ್ನು ಮತ್ತೊಮ್ಮೆ ಪರಿಶೀಲಿಸಲು ವಿಷಯವಾರು ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ಅಭಿಪ್ರಾಯಪಡೆದು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಹೀಗೆ ಕ್ರಮಬದ್ಧವಾಗಿ ನಡೆದ ಕೆಲಸಕ್ಕೆ ತಮ್ಮನ್ನು ತಾವು ಸಂಪೂರ್ಣ ತೊಡಗಿಸಿಕೊಂಡ 27 ಸಮಿತಿಗಳ ಅಧ್ಯಕ್ಷರು ಮತ್ತು ಸದಸ್ಯರನ್ನು ಹಾಗೂ ಉನ್ನತ ಪರಿಶೀಲನಾ ಸಮಿತಿಯ ಸಮಸ್ತರನ್ನು ಕೃತಜ್ಞತೆಯಿಂದ ನೆನೆಯುತ್ತೇವೆ. ಅಂತೆಯೇ ಸಮಿತಿಗಳ ಕೆಲಸ ಸುಗಮವಾಗಿ ನಡೆಯುವಂತೆ ವ್ಯವಸ್ಥೆಮಾಡಲು ಕಾರ್ಯಕ್ರಮ ಅಧಿಕಾರಿಗಳಾಗಿ ನಿಷ್ಠೆಯಿಂದ ದುಡಿದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘದ ಎಲ್ಲಾ ಅಧಿಕಾರಿಗಳನ್ನೂ ನೆನೆಯುತ್ತೇವೆ. ಸಹಕರಿಸಿದ ಸಿಬ್ಬಂದಿಗೂ ನಮ್ಮ ವಂದನೆಗಳು. ಅಭಿಪ್ರಾಯ ನೀಡಿ ಸಹಕರಿಸಿದ ಸರ್ವ ಸಂಘಟನೆಗಳು ಮತ್ತು ತಜ್ಞರಿಗೆ ಧನ್ಯವಾದಗಳು.

**(ನರಸಿಂಹಯ್ಯ)**
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು–85

**(ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ)**
ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು
ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು–85

©KTBS Not to be republished

# ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿಗಳ ವಿವರ

**ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು**

**ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ** : ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

## ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ

**ಅಧ್ಯಕ್ಷರು**

**ಎಸ್. ದೇವೇಂದ್ರ** : ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸ. ಕಲಾ ಕಾಲೇಜು, ಅಂಬೇಡ್ಕರ್ ವೀಧಿ, ಬೆಂಗಳೂರು.

**ಸದಸ್ಯರು**

**ಶ್ರೀ. ಜೈಪಾಲ್ ನಾಯ್ಡು** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, PES ಕಾಲೇಜು, ಬೆಂಗಳೂರು .

**ಶ್ರೀ. ಡಿ. ಭುವನಾನಂದ** : ಸ.ಶಿ, ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ವಿವೇಕನಗರ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ. ರಂಗಸ್ವಾಮಿ ನಾಯ್ಡು** : ನಿವೃತ್ತ ಶಿಕ್ಷಕರು, ಗಂಗಮ್ಮನಗುಡಿ ಬಡಾವಣೆ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ. ವಿ. ಶ್ರೀನಿವಾಸಲು** : ಸಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರ,

**ಶ್ರೀ. ಈಶ್ವರಪ್ಪ** : ಸ.ಶಿ, ಎ.ಇ.ಎಸ್. ತೆಲುಗು ಪ್ರಾ.ಶಾ, ಕಮ್ಮಗೊಂಡನಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀಮತಿ. ಕೆ.ವಿ.ನಾಗಲಕ್ಷ್ಮಿ** : ಸ.ಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ಶಿವಾಜಿನಗರ ಬೆಂಗಳೂರು

**ಶ್ರೀ. ಎ. ಶ್ರೀನಿವಾಸ** : ತೆಲಗು ಶಿಕ್ಷಕರು, BEL ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಶಾಲೆ, ಜಾಲಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

## ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿ

**ಡಾ. ಆರ್.ವಿ.ಎಸ್ ಸುಂದರಂ** : #498, ಚಿತ್ರಭಾನು ರಸ್ತೆ, ಕುವೆಂಪು ನಗರ, ಮೈಸೂರು.

**ಶ್ರೀ.ಜಿ.ಆರ್.ವೆಂಕಟೇಶ್ವರಲು** : ನಿವೃತ್ತ ಪ್ರಾಂಶುಪಾಲರು, ರಾಘವ ಕಲ್ಯಾಣ ಕಾಲೋನಿ, ಬಳ್ಳಾರಿ.

**ಶ್ರೀ. ಸುಜ್ಞಾನ ಮೂರ್ತಿ** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಹಂಪಿ ಕನ್ನಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಹಂಪಿ, ಬಳ್ಳಾರಿ ಜಿಲ್ಲೆ.

**ಸಲಹೆ ಮತ್ತು ಮಾರ್ಗದರ್ಶನ:**

**ಶ್ರೀ ನರಸಿಂಹಯ್ಯ** : ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬನಶಂಕರಿ 3ನೇಹಂತ ಬೆಂಗಳೂರು-85.

**ಶ್ರೀಮತಿ ಸಿ.ನಾಗಮಣಿ** : ಉಪನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬನಶಂಕರಿ 3ನೇ ಹಂತ ಬೆಂಗಳೂರು-85.

**ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜಕರು:**

**ಶ್ರೀಮತಿ ಆಶಾರಾಣಿ.ಎನ್** : ಸಹಾಯಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬನಶಂಕರಿ 3ನೇ ಹಂತ ಬೆಂಗಳೂರು-85.

©KTBS Not to be republished

# విషయ సూచిక


| క్రమసంఖ్య | పాఠం పేరు | పుటసంఖ్య |
|---|---|---|
| 1. | చిట్టెలుక (గేయం) | 1 |
| 2. | తీర్పు | 5 |
| 3. | చూసి చెప్పండి | 11 |
| 4. | మాకిష్టం......మాకిష్టం (గేయం) | 13 |
| 5. | యోగాసనాలు | 17 |
| 6. | ప్రభుత్వ ఆస్తులు-సంరక్షణ | 22 |
| 7. | సుభాషితాలు (పద్యాలు) | 27 |
| 8. | మనిషిలో దేవుడు | 33 |
| 9. | శ్రీ శ్రీ | 38 |
| 10. | దేశ ప్రేమ (పద్యం) | 42 |
| 11. | వర్షం (గేయం) | 46 |
| 10. | దేశ ప్రేమ (పద్యం) | 42 |
| 11. | వర్షం (గేయం) | 46 |
| 12. | అతిథి సత్కారం | 50 |
| 13. | తోలు బొమ్మలాట | 55 |
| 14. | ఇంద్ర ధనుస్సు (పద్యం) | 60 |
| 15. | ప్రభు భక్తి (నాటిక) | 64 |
| 16. | జాబు | 73 |
| 17. | చిట్టి కోయిల (గేయం) | 78 |
| 18. | చర్చా వేదిక | 82 |
| 19. | ఎ.పి.జె. అబ్దుల్ కలాం | 88 |
| 20. | బుద్ధిబలం (కవిత) | 92 |
| 21. | ఆరోగ్యమే మహాభాగ్యం (కథ) | 97 |


కంఠస్థపద్యాలు : పాఠం-1 చిట్టెలుక , పాఠం-4 మాకిష్టం......మాకిష్టం
గేయాలను కంఠస్థం చేయండి. పాఠం-7 లో సుభాషితాలు 1, 2, 3, 4
పాఠం-10 లో దేశ ప్రేమ 1, 3 పద్యాలను కంఠస్థం చేయండి.
పాఠం-11 వర్షం, పాఠం-7 చిట్టికోయిల,
పాఠం-20 బుద్ధిబలం గేయాలను కంఠస్థం చేయండి.
పాఠం-14 లో ఇంద్ర ధనుస్సు 3,6 పద్యాలను కంఠస్థం చేయండి.

©KTBS Not to be republished

## పాఠం - 1

# **చిట్టెలుక** (గేయం)

**సామర్థ్యం:** విన్న విషయాలను గ్రహించి అలా అయితే, అలా కాకపోతే అనే ప్రశ్నలకు జవాబులు చెప్పడం.

**విషయ పరిచయం:** ఎలుక ఆహారంకోసం వచ్చినపుడు దాని తీరుతెన్నులు చెప్పబడ్డాయి.



చిట్టెలుక వచ్చింది
వంటింట్లో దూరింది
కళ్ళతో అంతా వెదికింది
ఎర్రని పండును చూసింది
చల్లగ దగ్గర చేరింది
మెల్లగ దాన్ని కొరికింది
అందులో గుజ్జు జుర్రింది

కారం దెబ్బకు ఏడ్చింది
నోట్లో జొల్లు ఊరింది
కంట్లో నీరు కారింది
అంతలో అలికిడి వినింది
ఎవరోరాగా చూసింది
అంతే కలుగులో దూరింది.



© KTBS Not to be republished

## అభ్యాసం

### కొత్త పదాలు - చదవండి.

అలికిడి; ఊరింది; కళ్ళతో; కలుగు; గుజ్జు; జుర్రింది; జొల్లు; దూరింది; వెదికింది;

### అర్థాలు.

| | | |
|---|---|---|
| అలికిడి | = | శబ్దం |
| ఎర్రని పండు | = | పండు మిరపకాయ |
| కలుగు | = | రంధ్రం |
| జొల్లు | = | నోట్లో ఊరే నీరు (లాలాజలం) |

### ప్రాస పదాలు.

| | | |
|---|---|---|
| దూరింది | – | ఊరింది |
| చల్లగ | – | మెల్లగ |

### వ్యతిరేక పదాలు.

| | | |
|---|---|---|
| దగ్గర | × | దూరం |
| తీపి | × | చేదు |
| రావడం | × | పోవడం |

### క్రియా పదాలు

ఉదా : వచ్చింది, దూరింది మొదలైనవి

(మరికొన్ని క్రియాపదాలు రాయండి)

### ప్రశ్నలు.

1. ఎలుక ఎందుకు వంటింట్లో దూరింది ?
2. ఎలుక ఏపండు కొరకడంవల్ల ఏడ్చింది ?
3. ఎలుకలు ఎక్కడెక్కడ నివసిస్తాయి ?

©KTBS Not to be republished

4. ఎలుక అలికిడి వినకపోయినట్లయితే ఏమయివుండేది ?

5. ఎలుక మిరపపండు కొరకక పోయినట్లయితే ఏమయ్యేది ?

**ఇలా రాయండి**

| | | |
|---|---|---|
| కొరుకుట | = | కొరకడం |
| ఊరుట | = | |
| దూరుట | = | |
| జుర్రుట | = | |
| కారుట | = | |
| వెతుకుట | = | |
| ఏడ్చుట | = | |
| చేరుట | = | |

**జతచేయండి**

| అ | ఆ |
|---|---|
| 1. చిట్టెలుక | జుర్రింది |
| 2. మెల్లగ | ఏడ్చింది |
| 3. వంటింట్లో | వచ్చింది |
| 4. కారందెబ్బకు | కొరికింది |
| 5. గుజ్జు | దూరింది. |

**ఖాళీలను నింపండి**

1. అంతలో అలికిడి_________ వినింది 2. కంట్లో నీరు__________

3. ఎర్రని __________ చూసింది 4. కళ్ళతో అంతా__________

©KTBS Not to be republished

**సూచించినట్లు రాయండి:**

మాదిరి : ఎర్ర + ని = ఎర్రని

I. తెల్ల, నల్ల, పచ్చ.

II. నోరు + లో - నోట్లో

కన్ను + లో -

**తప్పొప్పులను గుర్తించండి.**

1. ఎలుక వంటింట్లో దూరలేదు ( )
2. మెల్లగదాన్ని కొరికింది ( )
3. కారం దెబ్బకు ఏడ్చలేదు ( )
4. ఎలుక కలుగులో దూరింది ( )

**సరైన పదాన్ని గుర్తించండి.**

మాదిరి : ఎలుక, ఎళుక, ఎలుఖ – ఎలుక

1. కారం, ఖారం, కార్రం – __________
2. అళికిడి, అలిఖిడి, అలికిడి – __________
3. కళుఘు, కలుగు, కళుగు – __________

**ఇలా చేయండి**

1. ఎలుకబొమ్మనుగీసి రంగు వేయండి.
2. చిట్టెలుక గేయాన్ని కంఠస్థం చేయండి.

* * *

©KTBS Not to be republished

# పాఠం 2

# తీర్పు

**సామర్థ్యం:** వివిధ విషయాలను గ్రహించి అలా అయితే, అలాకాకపోతే ? అనే ప్రశ్నలకు జవాబు చెప్పడం.

**విషయ పరిచయం:** మనిషికి తెలివితోపాటు సమయస్ఫూర్తి కూడా తోడైతే ఎంతటి పెద్ద సమస్యనయినా చాకచక్యంగా పరిష్కరించగలడు అని నిరూపించే కథ ఇది.

©KTBS Not to be republished

పూర్వం కాశీనగరంలో నలుగురు వర్తకులుండేవారు. వ్యాపారంకోసం వారు దూరదేశాలకు పోవలసివచ్చింది. వ్యాపారంలో తాము సంపాదించిన సొమ్మునంతా మూటకట్టి నమ్మకస్తురాలైన పూటకూళ్ళ పెద్దమ్మ దగ్గర దాచి, "మేము నలుగురం కలిసివచ్చి అడిగినపుడే ఈ సొమ్ము ఇవ్వాలి" అని మరీ మరీ చెప్పి వెళ్ళి పోయారు నలుగురు వర్తకులు. కాని తానొక్కడే ఎలాగైనా ఆ సొమ్మునంతా కాజేయాలనుకున్నాడు వయస్సులో అందరికన్నా చిన్నవాడైన నాలుగో వర్తకుడు.


కొన్ని నెలల తరువాత కాశీనగరానికి వెనుదిరిగి వచ్చారు నలుగురు వ్యాపారులు. బాగా ఆకలిగా ఉండటంతో, "పెందలకాడే వంట చెయ్యమని అవ్వతో చెప్పిరా" అని అందరికంటె చిన్నవాడయిన నాలుగో వ్యాపారిని పంపారు. మిగతా ముగ్గురు అవ్వ ఇంటికి దగ్గర్లో కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు. వెదకబోయిన తీగ కాలికి తగిలినట్లు, అదే అవకాశం కోసం ఎదురు చూస్తున్న నాలుగవ వ్యాపారి లోలోపలే సంతోషిస్తూ అవ్వ ఇంటికి వచ్చాడు. "అవ్వా....! అవ్వా!" అంటు తలుపు తట్టాడు. "ఎవరది... ? వస్తున్నా" అంటు వచ్చి తలుపులు తెరిచింది అవ్వ. ఎదురుగావున్న వ్యాపారిని గుర్తుబట్టి నువ్వా నాయనా! మిగతా ముగ్గురేరి... ? అనడిగింది.

''అదిగో అవ్వా అక్కడ కూచుని ఉన్నారు. నీదగ్గర దాచిన సొమ్ము తీసుకురమ్మని నన్ను పంపారు. కావాలంటె నువ్వే అడుగు'' అన్నాడు వ్యాపారి.

కొంతసేపు ఆలోచించిన అవ్వ, గుమ్మం దగ్గరికొచ్చి అల్లంత దూరాన కూచునివున్న ముగ్గురివైపు చూచి, చేతితో సైగచేసి అడిగింది. భోజనం గురించి అడుగుతుందేమో అనుకున్నవారు ''కానివ్వు'' అన్నట్లు చేతులు ఊపారు. కాని సొమ్మిచ్చి పంపమంటున్నారు అనుకున్న అవ్వ ''అలాగే నాయనలారా'' అంటూ ఇంట్లో దాచిన వారి సొమ్ము తెచ్చి నాలుగో వ్యాపారి చేతికిచ్చింది. వాడు ఆమాట ఈమాట చెప్తూ అవ్వ కళ్ళుగప్పి, దొడ్డిదారిన సొమ్ముతో పారిపోయాడు.

పొద్దు గూకుతుండగా మిగిలిన ముగ్గురు వర్తకులు ''అవ్వా వంట అయిందా'' ? అంటూ ఇంట్లోకి అడుగు పెట్టారు. ''లేదు నాయనలారా, ఈ రోజు తీరిక లేకపోయింది, కొంచెం ఆలస్యం అవుతుంది, కాసేపు ఇలా కూర్చోండి'' అంది అవ్వ. అదేంటవ్వ మేము పెందలకాడనే వంటచెయ్యమని కబురు పంపాం కదా ! మా స్నేహితుడు నీకు కబురు చెప్పలేదా ! అన్నారు. మీ స్నేహితుడు నాకేకబురు చెప్పలేదు, సరికదా మీరు తెమ్మన్నారని సొమ్మంతా తీసుకెళ్ళాడు. అదే కదా మీకు నేను సైగచేసి చెప్పింది అంది అవ్వ. దాంతో మిత్రుడు తమకు చేసిన మోసం అర్థమయ్యింది. అయినా సరే పోయిన సొమ్ము అవ్వదగ్గర్నుంచి ఎలాగైనా గుంజుకోవాలని రాజుగారి దగ్గరికెళ్ళి, మేము నలుగురు వ్యాపారులం కొంత సొమ్మును అవ్వ దగ్గర దాచి, ''మేము నలుగురం కలసి వచ్చి అడగినప్పుడే సొమ్ము ఇవ్వు'' అని విదేశాలకు వెళ్ళిపోయాం. కాని తిరుగు ప్రయాణంలో మాలో చిన్నవాడు చనిపోయాడు. మిగిలిన ముగ్గురం వచ్చి విషయం చెప్పి సొమ్ము అడిగితే, మీలో నాలుగోవాడికిచ్చాను అని అబద్ధం చెపుతోంది అవ్వ. ఎలాగైనా మీరే మాసొమ్మును మాకు ఇప్పించండి అని వేడుకున్నారు.

©KTBS Not to be republished



రాజు అవ్వను పిలిపించి అడిగాడు. కాని తాను వీరిలో నాల్గవ వ్యాపారికి సొమ్ము ఇచ్చానని పదే పదే చెప్పింది. అయినా అవ్వే మోసం చేస్తున్నదని భావించి, వారి సొమ్ము వారికి తిరిగి ఇవ్వాలని, లేకుంటె కఠిన శిక్ష తప్పదని తీర్పు ఇచ్చాడు రాజు. ''ఇదేం అన్యాయంరా దేవుడా''! అంటు నెత్తినోరు బాదుకుంటూ ఇంటిదారి పట్టింది అవ్వ.

దారి మధ్యలో గచ్చకాయలు ఆడుకుంటున్న యువకుల్లో ఒకడు అవ్వను చూసి, ''అవ్వ, ఎందుకు ఏడుస్తున్నావ్ ? ఏంజరిగింది ?'' అని అడిగాడు. ''ఏం చెప్పేది నాయనా! అంతా నా తలరాత''అంటూ జరిగిన తతంగమంతా పూసగుచ్చినట్టు చెప్పింది అవ్వ. అది విన్న ఆ కుర్రాడు, ''ఈ అన్యాయపు తీర్పు చెప్పిన వారినోట ఇదిగో మట్టి పడుగాక'' అంటూ గచ్చకాయను నేలకు విసిరాడు. ఆ యువకుడి పేరు రామన్న.

రామన్న అనిన మాటలు ఎలాగో రాజు చెవిన పడ్డాయి. ఇందులో ఏదో కిటుకు ఉందని అనుకున్న రాజు వెంటనే అవ్వను, రామన్నను, ముగ్గురు

Not to be republished


వ్యాపారులను సభకు పిలిపించాడు. రామన్న, ఈ ఫిర్యాదును నువ్వే విచారించి తీర్పు చెప్పు అన్నాడు.

ఫిర్యాదు చేసిన ముగ్గురు వ్యాపారులను, ముద్దాయి అవ్వను అడగవలసినదంతా అడిగి ఒక నిర్ణయానికి వచ్చిన రామన్న, అవ్వను ఎలాగైనా రక్షించాలనుకున్నాడు. సభలోని వారంతా రామన్న ఎలాంటి తీర్పు చెబుతాడోనని ఎదురు చూడసాగారు. సభకు నమస్కరించిన రామన్న, ''మహారాజా! అవ్వ దగ్గర వీళ్ళు సొమ్ముదాచి ''మేం నలుగురం వచ్చి అడిగినప్పుడే సొమ్ము ఇవ్వాలి'' అని అన్నారు కాబట్టి, ఆ ప్రకారమే వీళ్ళు నలుగురూ వచ్చి అడిగినప్పుడే అవ్వ వాళ్ళకు సొమ్ము చెల్లిస్తుంది'' అని తీర్పునిచ్చాడు. రాజుకు రామన్న తీర్పు వెనుక ఆంతర్యం అర్థం కాలేదు.

రామన్న తీర్పు విన్న ముగ్గురు వ్యాపారులు, చనిపోయిన మిత్రుణ్ణి ఎలా తీసుకురాగలం అని వాపోయారు. ఇంతలో కొందరు భటులు సొమ్ముతో పారిపోతున్న నాలుగో వ్యాపారిని బంధించి సభకు తీసుకువచ్చారు. తన తప్పిదాన్ని మన్నించమని రాజును వేడుకున్నాడు ఆ వ్యాపారి. మిగిలిన ముగ్గురు వ్యాపారులు కూడా తమను క్షమించమని ప్రాధేయపడ్డారు. కాని వారివల్ల అవ్వ మానసికంగా బాధపడింది, కాబట్టి అందుకు పరిహారంగా ఆనలుగురికి చెందిన సొమ్ములో ఒక భాగం అవ్వకిప్పించి, మిగిలిన సొమ్మును వ్యాపారులకు పంచమని కోరాడు రామన్న.

తన సభామర్యాదను కాపాడిన రామన్న సూక్ష్మ బుద్ధికి, సమయస్ఫూర్తికి మెచ్చుకున్న రాజుగారు ''మర్యాద రామన్న'' అన్న బిరుదుతో రామన్నను సత్కరించి, తన కొలువులోనే న్యాయాధిపతిగా నియమించాడు. ''ధర్మరాజువై చిరకాలం జీవించునాయనా''! అని రామన్నను దీవించింది అవ్వ. సభలోని వారంతా రామన్నకు జేజేలు పలికారు.

©KTBS Not to be republished



# అభ్యాసం

## కొత్త పదాలు - చదవండి.

ఆంతర్యం; కళ్ళుగప్పి; దొడ్డిదారి; కబురు; గచ్చకాయ; గుంజుకోవడం; తతంగం; పరిహారం; పూసగుచ్చు; ఫిర్యాదు; ప్రాధేయపడడం; పెందలకాడ; పూటకూళ్ళు; మానసికంగా; వర్తకులు;

## అర్థాలు

పూటకూళ్ళు = పూర్వం బాటసారులకు డబ్బుతీసుకుని భోజనం పెట్టే పద్ధతి; పెందలకాడ = పొద్దుగూకకముందు; దొడ్డిదారి = పక్కదారి; కళ్ళుగప్పి = తప్పించుకుని; కబురు = వార్త; తతంగం = జరిగిన విషయం; పూసగుచ్చు = ఏదీ వదలకుండ; గచ్చకాయ = అచ్చనగాయ (చిన్న రాయి); ఆంతర్యం = లో అర్థం (మనసులోని భావన); కిటుకు = తెలివైన ఆలోచన;

## వ్యతిరేక పదాలు

| | | |
|---|---|---|
| మర్యాద | × | అమర్యాద |
| దూరం | × | దగ్గర |

**అన్యదేశ పదాలు**

ఖబర్ = కబురు, ఫిర్యాద్ = ఫిర్యాదు

**సామెత**

''వెదకబోయిన తీగ కాలికి తగిలినట్లు'

**జాతీయం**

''నెత్తినోరు బాదుకొను''

(పిల్లలకు మరికొన్ని సామెతలు, జాతీయాలు చెప్పండి)

**ఒక్క వాక్యంలో జవాబు రాయండి.**

1. నలుగురు వ్యాపారులు సొమ్ము ఎవరి దగ్గర దాచారు ?
2. సొమ్మంతా ఎవరు కాజేయాలనుకున్నారు ?
3. అవ్వ సొమ్మంతా ఎవరికిచ్చానని చెప్పింది ?
4. దారిలో యువకులు ఏ ఆట ఆడుకుంటున్నారు ?

**ఖాళీలను సరైన జవాబుతో నింపండి.**

1. పూర్వం__________ లో నలుగురు వర్తకులుండేవారు.
2. రాజు __________ అన్న బిరుదు ఇచ్చాడు.
3. సభలోని వారంతా రామన్నకు __________ పలికారు.

**సందర్భాలు వివరించండి.**

1. ''నువ్వా నాయనా ! మిగతా ముగ్గురేరి... ?''
2. ''మేం నలుగురం కలిసివచ్చి అడిగినపుడే సొమ్ము ఇవ్వ''.
3. ''అవ్వ ఎందుకేడుస్తున్నావ్'' ?
4. ''ధర్మరాజువై చిరకాలం జీవించునాయనా''!

**ప్రకృతి - వికృతి**

శిక్ష - సిచ్చ, రాజు - రేడు

**కలిపి చదవండి.**

| | | | | |
|---|---|---|---|---|
| అవ్వకు | + | ఇప్పించి | = | అవ్వకిప్పించి |
| సొమ్ము | + | అంత | = | సొమ్మంత |
| గుర్తు | + | పట్టి | = | గుర్తుబట్టి |


©KTBS Not to be republished

## పాఠం 3

# చూసి చెప్పండి

**సామర్థ్యం:** చిత్రకథలను, గోడ పత్రికలను చదవడం.

**విషయ పరిచయం:** పల్లె, పట్టణ వాతావరణాలు, వాటి మధ్యగల తేడాలను, పోలికలను పిల్లల చేత మాట్లాడించటానికి తోడ్పడే సన్నివేశాలు.





Not to be republished

# అభ్యాసం

**బొమ్మను చూసి జవాబులు చెప్పండి.**

1. బొమ్మలో గల సన్నివేశాలు చెప్పండి ?
2. బొమ్మలో గల ఇళ్ళ రకాలు ఏవి ?
3. బొమ్మలో కదిలే వస్తువులు ఏవి ?
4. ఎంతమంది పంచె ధరించి ఉన్నారు ?
5. పోలీసు ఎక్కడ నిలుచుని ఉన్నాడు ?
6. బొమ్మలో తలుపులు తెరచి ఉన్న ఇళ్ళు ఎన్ని ఉన్నాయి ?

**వీటిని కనుక్కొందామా!**

1. బొమ్మలో కనిపించే పనులు

ఉదా: నీరు తోడడం

________________

________________

________________

________________

________________

2. చిత్రంలో కనబడే వాహనాల పేర్లను చెప్పండి.
3. చిత్రంలో కనబడే పక్షులు, జంతువుల పేర్లను చెప్పండి.

**నీ చుట్టపక్కల.**

1. బొమ్మలో ఉన్న వాటిలో నీ ఇంటి చుట్టుప్రక్కల ఏమున్నాయో చెప్పండి ?
2. ఉదయం వేళలో మీ పరిసరంలో నీవు వినే శబ్దాలు ఏవి ?
3. ఈ బొమ్మలో నీవు ప్రతిరోజు చూసే సంఘటనలలో లేనివి ఏవి ?
4. మీ వీధిలో ఉన్న ఇళ్ళరకాలను, వాటి సంఖ్యను చెప్పండి ?

**నటించి చూడండి**

1. వీధిలో కూరగాయలు అమ్మేవాడి విధంగా.
2. నీవు కూరగాయలను ఏ విధంగా బేరం చేస్తావు.

**ఇలాచేయండి**

రకరకాల చిత్రాలను పిల్లలకిచ్చి మాట్లాడించండి. భాషణ నైపుణ్యాన్ని పెంపొందించండి. మౌఖిక పరీక్షకు ఈ పాఠం ఉపయోగం.



©KTBS Not to be republished

## పాఠం 4

# మాకిష్టం......మాకిష్టం (గేయం)

**సామర్థ్యం**: వాక్యాలను సరైన క్రమంలో స్పష్టంగా రాయడం.
**విషయ పరిచయం**: కల్మషంలేని పిల్లల మనోభావాలకు అద్దం పడుతుంది ఈ గేయం.

మాకిష్టం మాకిష్టం
ఆటలంటె మాకిష్టం
పాటలంటె మాకిష్టం
ఆటలకన్నా పాటలకన్నా
తుంటరి పనులే మాకిష్టం



కొత్త బట్టలు మాకిష్టం
పౌడరు స్నోలు మాకిష్టం
బట్టల కన్నా స్నో పౌడరుకన్నా
మట్టిలో ఆటలే మాకిష్టం ||మాకిష్టం||

చంద్రుడంటె మాకిష్టం
చుక్కలంటె మాకిష్టం
చంద్రుడికన్నా చుక్కలకన్నా
వాటి వెన్నెలంటేనే మాకిష్టం



పాపలంటె మాకిష్టం
పువ్వులంటె మాకిష్టం
పాపలకన్నా పువ్వులకన్నా
వాళ్ళ నవ్వులంటేనే మాకిష్టం ||మాకిష్టం||

©KTBS Not to be republished

జున్నంటె మాకిష్టం
వెన్నంటె మాకిష్టం
జున్నుకన్నా వెన్నకన్నా
అమ్మచేతి ముద్దంటేనే మాకిష్టం



అమ్మమ్మంటె మాకిష్టం
తాతయ్యంటె మాకిష్టం
అమ్మమ్మకంటె తాతయ్యకంటె
వారి కథలంటేనే మాకిష్టం ||మాకిష్టం||



అమ్మంటె మాకిష్టం
నాన్నంటె మాకిష్టం
అమ్మకంటె నాన్నకంటె
టీచరంటేనే మాకిష్టం

టీచరంటె మాకిష్టం
పాఠాలంటె మాకిష్టం
టీచరుకన్నా పాఠంకన్నా
వారి మంచి మాటలే మాకిష్టం ||మాకిష్టం||

✤ ✤ ✤ ✤

©KTBS Not to be republished

# అభ్యాసం

**కొత్తపదాలు - చదవండి.**

అమ్మమ్మ; జున్ను; తుంటరి; పాపలు; పౌడరు; వెన్న; స్నో;

**అర్థాలు.**

| | | |
|---|---|---|
| అమ్మమ్మ | = | అమ్మకు అమ్మ |
| జున్ను | = | ఆవు పాలతో తయారుచేసే తినుపదార్థం |
| తుంటరి | = | అల్లరి |
| స్నో | = | ముఖానికి పూసుకునే తెల్లని పదార్థం (క్రీం) |

**ద్విత్వాక్షరాలు [ఒక హల్లు అదే హల్లుతో కూడివుండే అక్షరం]**

| | | | |
|---|---|---|---|
| జున్ను | - | న్ను | [ న, న ] |
| కప్ప | - | ప్ప | |
| అమ్మ | - | మ్మ | |

**సంయుక్తాక్షరాలు (ఒక హల్లు వేరే హల్లుతో కూడివుండే అక్షరం)**

| | | | |
|---|---|---|---|
| కష్టం | = | ష్ట | [ ష, ట ] |
| స్నోలు | = | స్నో | |

**వ్యతిరేక పదాలు**

| | | |
|---|---|---|
| కొత్త | × | పాత |
| ఇష్టం | × | అయిష్టం |
| మంచి | × | చెడు |

**ఒక పదం లేదా వాక్యంతో జవాబు రాయండి.**

1. పిల్లలకి ఎవరి కథలంటె ఇష్టం ?
2. ఎక్కడ ఆడడమంటె పిల్లలకు ఇష్టం ?

©KTBS Not to be republished

**నాలుగైదు వాక్యాలలో రాయండి.**

1. మీకు ఎక్కడ ఆడడమంటె ఇష్టం ? ఎందువల్ల ?
2. ఆవు, కొబ్బరిచెట్టు వీటిగురించి మీ మాటల్లో రాయండి.
3. మీకు ఎవరంటె ఇష్టం ? ఎందువల్ల ఇష్టం ?

**వ్యాసరూప ప్రశ్నలు**


1. గేయాన్ని చూచి రాయండి.
2. గేయాన్ని కంఠస్థం చేసి చెప్పండి.(మౌఖికం)

**విడదీసి చదవండి.**

| | | | | |
|---|---|---|---|---|
| జున్నంటె | = | జున్ను | + | అంటె |
| వెన్నంటె | = | వెన్న | + | అంటె |
| మాకిష్టం | = | మాకు | + | ఇష్టం |
| నవ్వులంటేనె | = | నవ్వులు | + | అంటేనె |

**ఇలా చేయండి.**

1. చేతిరాతపుస్తకంలో ఈ గేయాన్ని రాయించండి.
2. మాకిష్టం......మాకిష్టం గేయాన్ని కంఠస్థం చేయండి.




©KTBS
Not to be republished

## పాఠం 5

# యోగాసనాలు

**సామర్థ్యం**: మౌఖిక సూచనల తీరును అర్థం చేసుకుని, సామూహిక కృత్యాలను ఆచరించడం.

**విషయ పరిచయం**: ''ఆరోగ్యమే మహాభాగ్యం'' అన్న మాట అచరణలో మనం అనేక విధానాలను అనుసరిస్తాం. అలాంటి విధానాలలో యోగాసనాలు ప్రముఖమైనవి మరియు ప్రాచీనమైనవి. అలాంటి యోగాసనాల గురించి కొద్దిపాటి విషయం ఈ పాఠంలో చెప్పబడింది.



యోగా అంటె కలయిక, ఆసనం అంటే కూర్చోవడం. శరీరం, మనసు కలయికయే యోగాసనం శరీంలోని అవయవాల పరస్పర కలయికవల్ల కండరాలలో కదలికలు ఏర్పడుతాయి. తత్ఫలితంగా రక్త ప్రసరణ సులభంగా జరిగి, మనిషి ఆరోగ్యానికెంతో మేలు కలుగుతుంది. యోగాసనాలు అనేకం. ఈ పాఠంలో రెండు యోగాసనాలతోపాటు, సూర్య నమస్కారంలోని భంగిమలు పరిచయం చేయబడ్డాయి.


©KTBS Not to be republished

మనిషి తన ఆరోగ్యం కోసం నియమనిష్ఠలను, క్రమశిక్షణను పాటిస్తుంటాడు. అలాంటి ప్రయత్నాలలో యోగా ఒకటి. యోగా గూర్చి క్రీ.శ 2వ శతాబ్దంలో **పతంజలి మహర్షి** "యోగసూత్రం" అనే గ్రంథం రాశాడు. అతి సామాన్యులకు కూడా సులభంగా అర్థమయ్యేటట్టు యోగసారాన్ని 195 సూత్రాలలో వివరించాడు. అందులో యోగాసనాలు, వాటి ప్రాముఖ్యం, ఆచరణ విధానాలు, ఉపయోగాలు వివరించబడ్డాయి. యోగాసనాలను ఆచరించడం వల్లనే మన పూర్వీకులు ఎంతో ఆరోగ్యంగా, ఉత్సాహంగా వందేళ్ళవరకు బ్రతికేవారు.

నేటి యాంత్రికయుగంలో అనుక్షణం మానసిక ఒత్తిళ్ళకు గురవుతున్న మనిషి, యోగా ప్రాముఖ్యాన్ని గుర్తించి, ఆచరించడం ఆరోగ్యదాయకం.

శరీరం, మనస్సు రెండింటిని కేంద్రీకరించడమే యోగా. యోగాభ్యాసం వల్ల మనిషి శారీరక, మానసిక, భావనలపై నియంత్రణకలిగి ఆధ్యాత్మిక అనుభవం పొందుతాడు. యోగాసనాలు చేయడానికి ముందుగా జాగింగ్, మడమలు వదులు చేయడం, మోకాళ్ళు కీళ్ళు వదులు చేయడం, నడుం ముందుకు వెనుకకు వంచడం, ప్రక్కలకు తిప్పడం, చేతులు చాపడం మొదలైన శిథిలీకరణ వ్యాయామాలుచేయాలి. దీనివల్ల శరీరంలో యోగసాధనకు కావలసిన శక్తి కలిగి ఆసనాలకు అనుకూలంగా మారుతుంది.

©KTBS Not to be republished



**సూర్య నమస్కారం** : సూర్యోదయ వేళలో సూర్యునికి ఎదురుగా వేసే ఆసనాలను సూర్యనమస్కారాలు అంటారు. వీటికి అధిక ప్రాధాన్యం కన్పిస్తుంది. సూర్యునికి నమస్కరించడం కేవలం యోగాసనమే కాదు, అది మన బుద్ధిశక్తిని కూడా పెంపొందిస్తుంది.

సూర్యనమస్కారాలను 12 భంగిమలలో చేయవచ్చు. ఆ పద్ధతులను ఈ ప్రక్క చిత్రాలలో చూడండి.

## 1. పద్మాసనం:



**స్థితి** : రెండు కాళ్ళు చాపి పాదాలు దగ్గర దగ్గరగా ఉంచి అరచేతులను పిరుదుల ప్రక్కన నేలపై ఉంచి కూర్చోండి. కుడి కాలిని మడచి, కుడి పాదాన్ని ఎడమ తొడ గజ్జల్లో ఉంచండి. ఎడమ కాలిని కూడా మడచి ఎడమ పాదాన్ని కుడివైపు గజ్జలలో ఉంచండి. అరచేతులను ఆకాశంవైపు తిప్పి మోకాళ్ళపై ఉంచండి. ఇప్పుడు రెండు చేతులలోని చూపుడు వ్రేళ్ళనీ బొటన వ్రేలిని కలిపి మిగతా వ్రేళ్ళను నేరుగా ఉంచండి (చిన్‌ముద్ర). కొంత సేపుతర్వాత ఎడమ కాలిని, కుడి కాలిని కూడా మామూలుగా ఉంచి యథాస్థితికి తిరిగి రండి.

**లాభాలు** : శరీరానికంతటికి క్రమబద్ధమైన శక్తి ప్రసరిస్తుంది.

## 2. వజ్రాసనం :

**స్థితి** : కాళ్ళు నేరుగా చాచండి. పాదాలు దగ్గర, దగ్గరగా ఉండేటట్టుగా, రెండు అరచేతులనూ పిరుదల ప్రక్కన నేలపై ఉంచి కూర్చోండి. కుడి కాలిని మడచి పాదాన్ని పిరుదుల క్రింద ఉంచండి. ఎడమ కాలిని కూడా మడచి పాదాన్ని పిరుదుల క్రింద చేర్చండి. మోకాళ్ళు దగ్గర దగ్గరగా ఉంచాలి. అరచేతులను తొడలపై ఉంచి, నిటారుగా ప్రశాంతంగా ఉండండి. శ్వాసగతి నిదానంగా ఉండాలి. కొంత సేపయ్యాక నెమ్మదిగా ఎడమ



© KTBS Not to be republished

కాలిని మామూలుగా భంగిమలోకి తీసుకురండి. అలాగే కుడికాలిని కూడా నేరుగా చాచి స్థితికి రండి.

**లాభాలు** : కాళ్ళ కీళ్ళు, కండరాలు, సడలించబడి, పొట్ట కింది భాగానికి రక్త ప్రసరణ మెరుగవుతుంది. రక్తపోటు, చిన్న ప్రేగుల వ్యాధులకు ఈ ఆసనం మంచిది.

## అభ్యాసం

**కొత్తపదాలు - చదవండి.**

ఆచరణలు; ఆరోగ్యదాయకం; కండరాలు; కేంద్రీకరించు; నియంత్రణ; నిష్ఠ; పతంజలి; మహర్షి; మానసిక; రక్తపోటు; వ్యాయామం; శరీరం; శిథిలీకరణం;

**అర్థాలు.**

| | | |
|---|---|---|
| ఆధ్యాత్మికం | = | భక్తి వేదాంత సంబంధమైన |
| ప్రాముఖ్యం | = | గొప్పతనం |
| పిరుదులు | = | పిర్రలు |
| శిథిలీకరణం | = | శరీరంలోని అంగాలను యోగా చేయడానికి అనుకూలంగా చేసే చిన్న చిన్న వ్యాయామాలు. |

**ప్రశ్నలకు జవాబు రాయండి.**

1. మనిషి ఆరోగ్యం కోసం ఏంచేస్తుంటాడు ?
2. ''యోగ సూత్రం'' గ్రంథాన్ని ఎవరు రాశారు ?
3. పతంజలి ముని యోగసారాన్ని ఎన్ని సూత్రాలలో వివరించారు ?
4. ఎందువల్ల మన పూర్వీకులు ఆరోగ్యంగా ఉండేవారు ?
5. మనిషి ఈ యాంత్రికయుగంలో దేనికి గురవుతున్నాడు ?
6. దేన్ని "యోగా" అని అంటారు?

©KTBS Not to be republished

**ఖాళీలు**

1. యోగా గురించి __________ శతాబ్దంలో చెప్పబడింది.
2. సూర్యనమస్కారాలను __________ భంగిమలలో చేయవచ్చు.

**వ్యతిరేక పదాలు**

| | | |
|---|---|---|
| 1. ఆరోగ్యం | × | అనారోగ్యం |
| 2. ఆకాశం | × | భూమి |
| 3. నిదానం | × | వేగం |
| 4. చిన్నది | × | పెద్దది |
| 5. సంతోషం | × | అసంతోషం |

**ప్రకృతి - వికృతి**

1. ఋషి – రుషి
2. శక్తి – సత్తి

**విడదీసి చదవండి**

| | | | | |
|---|---|---|---|---|
| సూర్యోదయం | = | సూర్య | + | ఉదయం |
| యోగాసనాలు | = | యోగ | + | ఆసనాలు |
| పద్మాసనం | = | పద్మ | + | ఆసనం |

**సొంత వాక్యాలలో రాయండి**

1. క్రమశిక్షణ, 2. వందేళ్ళు, 3. ఆరోగ్యం, 4. ప్రశాంతం.

**ఇలా చేయండి**

యోగాసనాల చిత్రాలను సేకరించండి.

* * *

©KTBS Not to be republished

## పాఠం 6


# ప్రభుత్వ ఆస్తులు: సంరక్షణ

(సంభాషణ)

**సామర్థ్యం :** 1. సంవాదం, చర్చ మరియు నాటకాలను వినడంతో పాటు అర్థం చేసుకోవడం.

2. ఉక్తలేఖనం సహాయంతో సరియైన గుర్తులను ఉపయోగించి వాక్యాలు రాయడం.

**విషయ పరిచయం**: అనేక ప్రభుత్వ ఆస్తులను గురించి వివరించి, వాటి సంరక్షణ బాధ్యత ప్రజలదే అనే కర్తవ్యాన్ని ఈ పాఠం తెలుపుతుంది.




ఉదయం తాతయ్య మార్కెట్ నుండి కూరగాయల సంచిని పట్టుకొని ఇంటికి వచ్చేసరికి పిల్లలు అప్పటికే ఇంటికి తిరిగి వచ్చి గోలగోలగా అరుస్తూ కేరింతలు కొడుతున్నారు.



Not to be republished ©KTBS

తాతయ్య : ఏరా పిల్లలూ, బడినుండి అప్పుడే వచ్చారేంటి ?

మనవరాలు : తాతయ్యా! తాతయ్యా! ఈ రోజు మాకు స్కూల్ లేదు.

తాతయ్య : ఎందుకని ?

మనవరాలు : ఏమో తాతయ్యా మాకేం తెలుసు ?

మనవడు : ఈ రోజు ఏదో సమ్మె చేస్తున్నారట తాతయ్యా అందుకే మాకు సెలవు ఇచ్చారు.

తాతయ్య : ఇదేం ఖర్మరా ? ఎప్పుడు చూసినా సమ్మెలు సమ్మెలు సమ్మెలు.

మనవడు : తాతయ్యా ఇంతకూ సమ్మె అంటే ఏమిటి ?

తాతయ్య : ఏదైన ఒక విషయంపైన నిరసన తెలుపుతూ పనులను స్తంభింపచేయడాన్ని "సమ్మె" అంటారు బాబు.

మనవడు : సమ్మె చేయడం వల్ల నష్టం కదా తాతయ్యా ?

తాతయ్య : ఔను! ఔను! సమ్మెవల్ల ఎన్నో నష్టాలు, అసౌకర్యాలు కలిగి పనులెన్నో నిలబడి పోతాయి. ఫుట్‌పాత్ మీద అమ్ముకునే చిన్న చిన్న వ్యాపారస్థులకు, ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు, బ్యాంకులకు, కాలేజీలకు నష్టం వాటిల్లుతుంది.

మనవరాలు : ఔను తాతయ్యా! సమ్మె జరుగుతున్నప్పుడు ఎవరికైన ప్రమాదాలు జరిగితే ఆసుపత్రులు కూడా మూసివేస్తారా ?

తాతయ్య : లేదు లేదు, ఆసుపత్రులు, మందుల షాపులు ఎప్పటికీ మూయరు. ఎందుకంటే అవి అత్యవసర సేవా విభాగాలు మరి.

మనవడు : తాతయ్యా! సమ్మెలు మనఊళ్ళో మాత్రమేనా లేదా అన్ని చోట్లా జరుగుతాయా ?

©KTBS Not to be republished

తాతయ్య : మన ఊళ్ళోనేకాదు, సమ్మెలు అన్ని పట్టణాలలో, నగరాలలోనూ జరుగుతుంటాయి.

మనవరాలు : సమ్మెలు ఎవరు చేస్తారు ?

తాతయ్య : నిరసన ప్రకటించే వాళ్లెవరైనా సమ్మెలు చేస్తారు తల్లి.

మనవరాలు : మరి సమ్మెచేసే వాళ్ళు అలా అల్లరి చేస్తారెందుకు ?

తాతయ్య : అల్లరి మూకలు కొంతమంది అలాచేస్తూ, ఇతరుల ఆస్తికి నష్టం కల్గిస్తుంటారు. అది చాలా తప్పు.

మనవడు : అందుకేనా తాతయ్యా సమ్మెరోజుల్లో చాలామంది పోలీసులు రోడ్లపై ఉంటారు.

తాతయ్య : అవును బాబు అలాంటి ఆకతాయి మూకల వలన సమాజ సంపదకు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలుగకుండా రక్షణ కోసం పోలీసులు రోడ్లపై వుంటారు.

మనవడు : ప్రభుత్వం అంటే మనమే అని మా టీచరు చెప్పింది. అంటే ప్రభుత్వ ఆస్తికి నష్టం కల్గితే మనకు నష్టం కలుగుతుంది కదా!

తాతయ్య : సరిగ్గా చెప్పావురా, ప్రభుత్వం అంటే ప్రజలు, ప్రజలంటే ప్రభుత్వం. కాబట్టి ప్రభుత్వానికి నష్టం కలిగితే అది మనకూ నష్టం. అందుకే ప్రభుత్వ ఆస్తులను రక్షించవలసిన బాధ్యత పౌరులందరి కర్తవ్యం.

మనవరాలు : ప్రభుత్వ ఆస్తులంటే ఏమిటి తాతయ్యా ?

తాతయ్య : పాఠశాలలు, కాలేజీలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలు, వీధిదీపాలు, బస్టాండులు, పోలీసు స్టేషన్లు మొదలైనవి అన్నీ ప్రభుత్వ ఆస్తులే ఎందుకంటే వీటి ఉపయోగం ప్రజలందరికి ఉంటుంది బాబు వీటన్నింటినీ మనం రక్షించుకుంటే ప్రజలు హాయిగా జీవించవచ్చు.

©KTBS Not to be republished

మనవడు : ఈ సమ్మెలేవీ లేకుంటే ఎంత బాగుంటుంది కదా!

మనవరాలు : ఔను! ఔను! ఎంచక్క మేము స్కూలుకు పోయి బాగా చదువుకోవచ్చు కదా!

తాతయ్య : ఔన్రా నా బంగారు కొండల్లారా (వారిని దగ్గరకు తీసుకున్నాడు)

## అభ్యాసం

**కొత్తపదాలు-చదవండి.**

ఆకతాయి; కర్తవ్యం; కేరింతలు; గోలగోల; నిరసన; ప్రభుత్వం; సమ్మె; స్తంభించు.

**అర్థాలు.**

| | | |
|---|---|---|
| ఆకతాయి | = | అల్లరి |
| కేరింతలు | = | కేకలు |
| స్తంభించుట | = | నిలిపివేయడం |

**వ్యతిరేక పదాలు.**

| | | |
|---|---|---|
| జ్ఞానం | × | అజ్ఞానం |
| విద్య | × | అవిద్య |
| పుట్టుట | × | గిట్టుట |
| ధర్మం | × | అధర్మం |
| ఉదయం | × | సాయంత్రము |

©KTBS Not to be republished

**ఇచ్చిన పదాలను ఉపయోగించి ఖాళీలు నింపండి.**

(ఆగి, నష్టం, ప్రజలు, స్కూల్)

1. సమ్మె చేయడం వల్ల ______________ ఉంది.
2. సమ్మె వల్ల పనులు అన్నీ ______________ పోతాయి.
3. ప్రభుత్వం అంటే ______________
4. సమ్మె లేకుంటె ఎంచక్కా ______________ కు పోవచ్చు.

**గుంపుకు చెందని పదాలు గుర్తించండి.**

1. బడి, స్కూల్, స్టూల్, పాఠశాల
2. టీచరు, పోలీసులు, రక్షకభటులు, సైనికులు
3. అక్క, చెల్లి, పిల్లి, అన్న

**ఒక్క వాక్యంలో జవాబు రాయండి.**

1. తాత సంచిలో ఏమి తెచ్చాడు ?
2. సమ్మె అంటే ఏమిటి ?
3. ప్రభుత్వ ఆస్తులను రక్షించవలసిన బాధ్యత ఎవరిది ?

**రెండు, మూడు వాక్యాలలో జవాబు రాయండి.**

1. ఏవేవి ప్రభుత్వఆస్తులు ?
2. ప్రభుత్వ ఆస్తులను ప్రజలే ఎందుకు సంరక్షించాలి ?
3. మీ ప్రాంతాలలోగల ప్రభుత్వఆస్తులను పట్టీచేయండి ?
4. ఎవరైనా వీధిదీపాలు పగులగొట్టుంటె మీరేం చేస్తారు ?

**వీటికి సరైన విరామ చిహ్నాలు వేయండి.**

1. రాముని తండ్రి ఎవరు
2. అబ్బా ఎంత పెద్ద పాము
3. రాజు సీత బడికి వెళ్ళారు

❀❀❀

©KTBS Not to be republished

# పాఠం 7
# సుభాషితాలు

**సామర్థ్యం**: పరిచిత విషయాల గురించి అనర్గళంగా, సహజంగా మాట్లాడడం.

**విషయ పరిచయం** : మనిషి నిత్య జీవితంలో ఎన్నో మానవతా విలువలను అలవరచుకోవలసిఉంటుంది. అప్పుడే మనిషికి గౌరవం దక్కి మరొకరికి మార్గదర్శకుడు కాగలడు. సుభాషితాలలోని ఈ పద్యాలు విద్యార్థులలో మానవతా విలువలను పెంపొందించడానికి సహకరిస్తాయి.

(''వేమన పద్యాలను'' వేమన, ''సుమతి శతకాన్ని'' బద్దెన, ''కుమార శతకాన్ని'' నరసయ్య గార్లు రచించారు.)

* 1. విద్యలేని వాడు విద్యాధికుల చెంత
సుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడ గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

* 2. అనువు గాని చోటనధికుల మనరాదు
గొంచమైన నదియు గొదువ గాదు
కొండ అద్దమందు గొంచెమై యుండదా
విశ్వదాభిరామ వినురవేమ.

* 3. ధనము కూడ బెట్టి దానంబు చేయక
తానుదినక లెస్స దాచుకొనగ
తేనెటీగ గూర్చి తెరువరికియ్యదా
విశ్వదాభిరామ వినురవేమ.

©KTBS Not to be republished

✱ 4. ఇచ్చునదె విద్య, రణమున
జొచ్చునదే మగతనంబు సుకవీశ్వరులున్
మెచ్చునదె నేర్పు వాదుకు
వచ్చునదే కీడు సుమ్ము వసుధను సుమతీ!

5. ఎప్పుడు దప్పులు వెదకెడు
నప్పురుషుని గొల్వగూడదది యెట్లన్నన్
సర్పంబు పడగ నీడను
గప్ప వసించిన విధంబు గదరా సుమతీ!

6. ఉత్తమ గుణములు నీచున
కెత్తెరగున కలుగనేర్చు ? నెయ్యెడలందా
నెత్తిచ్చి కరగి బోసిన
నిత్తడి బంగారమగునె యిలలో సుమతీ!

7. వృద్ధ జన సేవ చేసిన
బుద్ధివిశేషజ్ఞుడనుచు బూతచరితుడున్
సద్ధర్మశాలియని బుధు
లిద్ధర బొగిడెదరు ప్రేమ యెసగ కుమారా!

8. ఆచార్యుని నెదిరింపకు
బ్రోచిన దొర నింద సేయబోకుము కార్యా
లోచనములొంద జేయకు
మాచారము విడువ బోకుమయ్య కుమారా!

9. తనయుడు చెడుగై యుండిన
జనకుని తప్పన్న మాట సత్య మెటుగుదుగా
వునసే జననీ జనకుల
కునపఖ్యాతి యగురీతి గొనకు కుమారా!

©KTBS
Not to be republished

**1. అర్థాలు**

విద్యాధికులు = బాగా చదువుకొన్న పండితులు; కొక్కెర = కొంగ;

**భావం**: చదువురాని వాడు పండితుల దగ్గర మసలుకొన్నంత మాత్రంచేత పండితుడుగా గుర్తించబడడు. అతని బండారం బయట పడుతూనే ఉంటుంది. కొలనులోని హంసల దగ్గర కొంగ తిరిగినంత మాత్రం చేత అది హంస అయి పోతుందా ?

**2. అర్థాలు**

అనువు = వీలు; కొదువ = లోటు;

**భావం**: సమయం, సందర్భం తనకు అనుకూలంగా లేనిచోట తన గొప్పతనాన్ని చాటుకోవడానికి ప్రయత్నించి నగుబాటు చెందకూడదు. కొంచం తగ్గి ప్రవర్తించినంత మాత్రాన చిన్నతనం రాదు. పెద్దదైన కొండ అద్దంలో చిన్నదిగానే కనిపిస్తుంది. అంత మాత్రం చేత దాని ఘనత తగ్గి పోతుందా ?

**3. అర్థాలు**

తెరువరి = బాటసారి; లెస్స = బాగుగా;

**భావం**: ఎవ్వరికీ దానధర్మాలు చేయక, తానూ అనుభవించక ధనాన్ని దాచుకొంటే అది ఇతరుల పాలవుతుంది, ఏదొంగైనా దోచుకొని పోతాడు. తేనెటీగలు చాలా కష్టపడి మకరందాన్ని సంపాదించి తాము తాగకుండా దాచు కొంటాయి. దారిన పోయేవాడు ఆ తేనెనుచూచి తేనెటీగలనదలించి తేనెను తీసుకుని పోతాడు కదా!

**4. అర్థాలు** :

నేర్పు = కవిత్వం, పాండిత్యం; రణం = యుద్ధం; వసుధ = భూమి;

**భావం**: ప్రపంచంలో ధనం, కీర్తిని ఇచ్చేది చదువు. పౌరుషం యుద్ధ ప్రవేశం వలననే తెలుస్తుంది. మంచి కవులు మెచ్చేదే కవిత్వం. తగవులాడటం హానికరం.

**5. అర్థాలు**

కొల్వ = సేవించుట; తప్పులు = లోపాలు; వెదకెడు = చూచునట్టి; సర్పం = పాము;

©KTBS Not to be republished

**భావం**: తనను మింగే పాము పడగ కింద నివసించే కప్పకు హాని ఎలా కలుగుతుందో, అలాగే ఎల్లప్పుడు తప్పులు వెదకడమే పనిగా గలవాని దగ్గర ఉండేవాడికి కష్టాలు తప్పవు.

**౬. అర్థాలు**

నీచులు = అల్పులు; ఉత్తమ గుణములు = మంచి బుద్ధులు; ఎత్తెరుగున = ఏవిధంగా; ఇలలో = భూమిపై; ఎత్తిచ్చి = సమానమయిన బరువుతో;

**భావం**: బంగారుతో సమానంగా ఇత్తడిని తూచి కరగించి పోసినా కూడా ఇత్తడి బంగారం కాలేదు. అలాగే నీచునికి ఏమి చేసినా మంచి వానికిగల గుణాలు రావు.

**7. అర్థాలు**

ఇద్ధరన్ = ఈ భూమియందు; చరితుడు = నడవడిక కలవాడు; పూత = పవిత్రమైన; వృద్ధులు = పెద్దలు;

**భావం** : పెద్దలను గౌరవంతో, భక్తితో గొలిచినవాడిని లోకంలో పరిశుద్ధమైన మనస్సు కలవాడనీ, తెలివితేటలు బాగుగా ఉన్నవాడనీ, ధర్మాలను తెలుసుకొన్న వాడనీ పెద్దలు మెచ్చుకుంటారు.

**౮. అర్థాలు**

ఆచారము = పెద్దలు ఆచరించినవి; కార్యాలోచన = పనియందు ఆలోచన; దొర = యజమాని; బ్రోచిన = పోషించిన;

**భావం**: ఉపాధ్యాయుని ఎదిరించకూడదు, మనలను కాపాడిన వారిని తిట్టకూడదు, ఏవిషయం గురించయినా ఒంటరిగా ఆలోచించకూడదు, మంచి నడవడిక వదలిపెట్టకూడదు.

**౯. అర్థాలు**

అపఖ్యాతి = చెడ్డపేరు; అగు = కలుగు; కొనకుము = చేయకుము; జనకుని = తండ్రిని; రీతిన్ = పద్ధతిని;

**భావం**: కుమారుడు దుర్మార్గుడయితే ఆ తప్పు తండ్రిదే అంటారు. కాబట్టి నీతల్లిదండ్రులకు అపకీర్తి తేవద్దు.

(1,2,3,4, పద్యాలను కంఠస్థం చేయండి)

©KTBS Not to be republished

# అభ్యాసం

## ప్రశ్నలకు జవాబు రాయండి

1. విద్య ప్రభావం ఎలాంటిదని వేమన చెప్పాడు ?
2. ఏసమయంలో ఎలా ప్రవర్తించాలని వేమన చెప్పాడు ?
3. దానం చేయని ధనం ఏమవుతుంది ?
4. బద్దెన చెప్పిన విలువలు ఎలాంటివి ?
5. తప్పులు వెతికేవాడి దగ్గర ఎలాంటిది ?
6. నీచుని స్వభావం ఎలాంటిది ?
7. వృద్ధజన సేవవల్ల ఫలమేమి ?
8. చేయకూడని పనులేవి ?
9. తల్లిదండ్రులపట్ల కుమారుని బాధ్యతలేవి ?

## ఖాళీలలో సరైన జవాబు రాయండి

1. కొలని హంసలకడ__________________ యున్నట్లు.
2. కొండ అద్దమందు __________________ యుండదా.
3. వచ్చునదె __________________ సుమ్ము వసుధను సుమతీ.
4. ధనముకూడ బెట్టి __________________ చేయక.

## పర్యాయ పదాలు

పండితుడు = కోవిదుడు, చదువరి, విద్వాంసుడు

## బహువచనాలు రాయండి

| | | |
|---|---|---|
| కొండ | – | కొండలు |
| ఈగ | – | |
| తప్పు | – | |
| హంస | – | |

©KTBS Not to be republished

**ప్రకృతి - వికృతి**

విద్య – విద్దె

హంస – అంచ

సర్పము – సప్పము

**వీటి వాసస్థలం తెల్పండి**

మాదిరి : హంస – కొలను

సర్పం –

ఎలుక –

కోతి –

మొసలి –


పక్షి –

**వీటిని గురించి మీ మాటల్లో చెప్పండి**

1. ఆవు 2. బడి 3. మధ్యాహ్న భోజనం 4. టి.వి.

**ఇలా చేయండి**

విద్యార్థులకు రకరకాల పద్యాలను నేర్పి, వాటిపట్ల ఆసక్తిని పెంచండి.



©KTBS Not to be republished

## పాఠం 8

# మనిషిలో దేవుడు

**సామర్థ్యం:** సన్నివేశానికి తగినట్లుగా వ్యావహారిక భాషను, గ్రాంథిక భాషను ఉపయోగించడం.

**విషయపరిచయం:** "నేర్చుకున్నది కొంత, నేర్చుకోవాల్సినది కొండంత". నేర్చుకునేకొద్ది ఊటలా ఊరుతుంటాయి నేర్చుకోవాల్సిన విషయాలు. నేనే గొప్ప అన్న గర్వం మనిషికి భంగపాటును తప్ప గౌరవం తెచ్చిపెట్టదు అనే సత్యానికి అద్దం పడుతుంది కథ.



©KTBS Not to be republished

కావేరీనదీ ఉరకలేస్తూ ప్రవహిస్తూవుంది. జోరుగాలివల్ల ప్రవాహం బాగా ఉధృతంగావుంది. ఒక పండితుడు తప్పనిసరి పరిస్థితుల్లో అవతలి ఒడ్డుకు వెళ్ళాల్సివచ్చింది. కాని అక్కడ ఒక చిన్న పడవ తప్ప మరేమీలేదు. ఆపడవ నడిపేవాడిదగ్గరికి వెళ్ళి, "నన్ను ఆవలి ఒడ్డుకు చేరవేయగలవా ?" అనడిగాడు పండితుడు. "సరేనన్నాడు" అతడు. పడవలో కూర్చున్నాడు పండితుడు. గడతో పడవను ముందుకు కదిల్చాడు పడవవాడు. పడవ ముందుకు సాగింది. కాసేపయ్యాక పడవ వాడిని పలకరించాడు పండితుడు.

| | | |
|---|---|---|
| పండితుడు | : | నీ నామమేమిటి... ? |
| పడవ వాడు | : | రంగయ్య... బాబు |
| పండితుడు | : | కళ్యాణమయినదా... ? |
| రంగయ్య | : | కాలేదండి |
| పండితుడు | : | వేద శాస్త్రాలేమైనా ఎరుగుదువా... ? |
| రంగయ్య | : | లేదండయ్య |
| పండితుడు | : | పోని సంస్కృతమైననూ నేర్చితివా... ? |
| రంగయ్య | : | ఊహు! రాదండి |
| పండితుడు | : | కనీసం విద్యనయినా అభ్యసించితివా... ? |
| రంగయ్య | : | లేదండి! |

''ఏమిటోయ్ రంగయ్య, ఏది అడిగిననూ రాదు, లేదు, కాదు అనుచుంటివి, అనగా నీకు తెలిసినది శూన్యము. అంటె 'ఈ పాటికే నీ సగము జీవితము వ్యర్థమైనది', ఇకపై ఏమి తెలుసుకోగలవు. నన్ను చూడుము, నేను సకల శాస్త్రములు, వేదములు ఎరుగుదును,'' అని పకపక నవ్వాడు పండితుడు. రంగయ్యకు మనస్సు చివుక్కుమంది.

ఇంతలో గాలి మరింత జోరుగా వీచసాగి పడవ అటూ ఇటూ ఊగసాగింది. పండితుడికి భయంవేసింది. ''ఒరే రంగయ్య! పడవ జలధిలో మునిగిపోవునని భయముగానున్నది. నీవేమిటి నిర్భీతితో ఉంటివి, నీకు భయము కలుగుట లేదా... ?'' అన్నాడు పండితుడు. నవ్వుతూ లేదన్నాడు రంగయ్య. ఇంతలో హోరుగాలికి అలలు ఉధృతమై వర్షంకూడా తోడయ్యింది. పడవకు చిల్లుకూడా పడింది. రంగయ్య మాత్రం తాపీగా గడవేస్తున్నాడు. మరింత భయంతో వణికి పోయిన పండితుడు, అయ్యా రంగయ్య! పడవకు చిల్లు పడినది, పైగా వర్షము, నాకు ఒడలు కంపించుచున్నది. నీవు మాత్రం నిర్భయుడవై వున్నావు కదయ్యా! పడవను వేగముగ నడుపుము అన్నాడు. చిల్లుగుండా పడవలోకి నీరు ఎక్కువగా రావడంవల్ల పడవ మెల్లగా నీటిలో మునగసాగింది. ''అయ్యా పండితుడా

©KTBS Not to be republished

మీరు వేదాలు, శాస్త్రాలు ఇంకా ఎన్నో నేర్చుకున్నారు, కాని ఈత నేర్చుకోలేదా మరి''అనడిగాడు. గజగజ వణికిపోతూ, ''లేదురా'' అన్నాడు పండితుడు. ''నేల మీద ఎన్ని నేర్చుకుని ఏంలాభం నీటిలో ఉండి ఈత రానప్పుడు. ఏమి రాక నాకు సగం జీవితమే వృధా అయ్యింది, కాని అన్నీ వచ్చినా ఈతరాక మీకు మొత్తం జీవితమే నాశనమవబోతుంది'' అన్నాడు రంగయ్య సగానికి పైగా నీటమునిగిన పడవలోంచి నదిలోకి దూకుతూ, పడవ మరింత నీట మునిగింది. నీటిలోపడి ఈతరాక ప్రాణభయంతో అరుస్తూ ''ఒరే రంగయ్యా ! నా జీవము జలమున కలసిపోనున్నది. కృపతో నన్ను ఆదు కొనుమురా,'' అంటూ ఏడ్వసాగాడు పండితుడు. తనను నొప్పించినా, హేళనగా మాట్లాడినా, పండితుడి పరిస్థితి చూసి జాలివేసింది రంగయ్యకు. ఎవరిదైనా ప్రాణమే కదా ! అనుకున్నాడు. వెంటనే నీటమునుగుతున్న పండితుడిని పట్టుకుని ఈదుకుంటూ ఒడ్డుకు చేర్చాడు. మనిషిలో దేవుడు వుంటాడని నిరూపించాడు.



కృతజ్ఞతతో ''ప్రాణదాతా నమో నమః'' అంటూ చేతులు జోడించాడు పండితుడు.

©KTBS Not to be republished

# అభ్యాసం

## కొత్తపదాలు - చదవండి.

ఆవలి; ఉరకలు; ఉధృతం; ఎరుగుదును; ఒడ్డు; కళ్యాణం; కృప; గడ; చిల్లు ; జలధి; జీవం; నమోనమః; నామం; పకపక; పోవడం; ప్రాణదాత; వ్యర్థం; సాయము; హరించుకు ;

## అర్థాలు

ఆవలి = అవతలి/మరోవైపు; ఉదృతం = జోరుగ; ఒడ్డు = గట్టు; కృప = దయ; గడ = పడవను నీటిలో కదిల్చే పొడవాటి కర్ర; చిల్లు = రంధ్రం; దాత = దానం చేసేవాడు; నామం = పేరు; వ్యర్థం = వృథా; హరించుకు పోవడం = తరిగి పోవడం/తగ్గడం; తాపీగా = ప్రశాంతంగా

## వ్యతిరేక పదాలు

| | | |
|---|---|---|
| భయం | × | నిర్భయం |
| వేగం | × | నిదానం |
| లాభం | × | నష్టం |

## ప్రకృతి - వికృతి

ఆశ్చర్యము – అచ్చెరువు

పండితుడు – పంతులు

## ఒక వాక్యంతో జవాబు రాయండి.

1. పండితుడు ఎక్కడికి వెళ్ళాల్సి వచ్చింది ?
2. రంగయ్య దేనితో పడవను ముందుకు కదిల్చాడు ?
3. ముందుగా ఎవరు ఎవరిని పలుకరించారు ?
4. ఈ కథలోని పాత్రలు ఏవి ?

©KTBS Not to be republished

## వ్యాసరూప ప్రశ్నలు

1. ఈ కథలో మీకు నచ్చిన పాత్ర ఏది, ఎందువల్ల నచ్చింది ?
2. ఈ కథను మీసొంత మాటల్లో చెప్పండి.
3. పండితుడిలాగ మాట్లాడుతూ అభినయించండి.
4. పడవ నడిపేవాడి విధంగా మాట్లాడుతూ అభినయించండి.
5. కథలోని రెండు పాత్రలను ఏకపాత్రాభినయం చేయండి.

## ఖాళీలను సరైన జవాబుతో నింపండి.

1. నీ__________ ఏమిటి ?
2. ఇంతలో గాలి మరింత __________ గా వీచసాగింది
3. కృపతో నన్ను __________ రా !

## కింది సందర్భాలను తెలపండి.

1. నేను సకల శాస్త్రములు, వేదములు ఎరుగుదును.
2. ఈతరాక మీకు మొత్తం జీవితమే నాశనమవబోతుంది.
3. ప్రాణదాతా నమో నమః

## ఇలా చేయించండి

1. దేవుడు, భక్తుడి పాత్రలతో మాట్లాడించండి.
2. మీరు కొన్ని వాక్యాలు ఇచ్చి వాటి భాషను మార్చి రాయించండి / మాట్లాడించండి.

ఉదా : 1. ఏమిరా, ఎటునుండి వచ్చినాడవు!

2. బాలకా ఆహారము భుజించితివా ?

✤ ✤ ✤ ✤

©KTBS Not to be republished

# పాఠం ౨

# శ్రీశ్రీ

**సామర్థ్యం** : చేతి రాతలను, ముద్రిత అక్షరాలను అనర్గళంగా చదవడం.

**విషయ పరిచయం**: తెలుగు ఆధునిక కవులలో శ్రీశ్రీ గారికి ప్రత్యేకమైన స్థానం వుంది. ఆయన కవితలు మనిషి రక్తాన్ని వాయువేగంతో పరిగెత్తించగల మహిమగల్గివున్నాయి. అటువంటి వ్యక్తి ఎదిగిన తీరు గల ఈ పాఠం విద్యార్థుల ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతుంది.



తెలుగు సాహిత్యంలో పరిచయం అవసరం లేని కవి శ్రీశ్రీ. అంతటి ప్రసిద్ధి పొందిన ఆధునిక కవి మరొకరు లేరు. ఇతని పూర్తి పేరు శ్రీరంగం శ్రీనివాసరావు. కవిత్వం, కథ, నవల, నాటిక, వ్యాసం వంటి సాహిత్య ప్రక్రియలన్నింటిలోనూ ప్రవేశమున్న ప్రతిభావంతుడు శ్రీశ్రీ.

శ్రీశ్రీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాలో 1910వ సంవత్సరము ఏప్రిల్ 30వ తేదీన సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో పూడిపెద్ద వెంకటరమణయ్య, అప్పలకొండ దంపతులకు జన్మించారు.

శ్రీశ్రీ పసితనంలోనే పద్య రచన పట్ల ఆకర్షితులైనారు. దానిని గమనించిన అతని తండ్రి అలంకార గ్రంథాలను తెచ్చి యిచ్చారు. శ్రీశ్రీ తొలి కవితా సంపుటి "ప్రభవ".


తొలి రోజులలో ''వీర సింహ విజయ సింహులు'' అనే నవలను రాశారు. అంతేగాక పద్యాలు, భావగీతాలు రాశారు. ఆనాడు ఆంధ్రదేశాన్ని తన సాహిత్యంతో ఉర్రూతలూగించిన దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి ప్రభావం శ్రీశ్రీ పై కూడా పడింది. తరువాతి రోజులలో శ్రీశ్రీ మార్క్సిస్టు సాహిత్యంచేత ప్రభావితులైనారు.

©KTBS Not to be republished

1934 నాటికి శ్రీశ్రీ ఆలోచనలలో మార్పు చోటు చేసుకుంది. తీవ్రమైన టైఫాయిడ్ జ్వరంతో మృత్యువుకు దగ్గరగా వెళ్ళి మళ్ళీ బ్రతకడం, ఆయన జీవితంలో గుర్తుంచుకోదగిన సంఘటన. ఆనాడు సమాజంలో నెలకొన్న ఆర్థిక మాంద్యం, ఆకలి, నిరుద్యోగం, యుద్ధ వాతావరణం శ్రీశ్రీలో అనేక ప్రశ్నలు లేవనెత్తాయి. జీవితం గురించి, సాహిత్య విలువల గురించి ఆయనలో కలిగిన కొత్త ఆలోచనలే ‘‘మహాప్రస్థానం’’ రచనకు ప్రేరణ కల్గించాయి. 1950లో మహాప్రస్థానం కవితా సంపుటి శ్రీశ్రీలోని కొత్త ఊహలకు ఊపిరిపోసింది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఇంతటి పేరుగాంచిన కవితా సంపుటి మరొకటి లేదు.

1956లో ఆయన రాసిన ‘‘మరో ప్రపంచం పిలిచింది’’ అన్న కవితతో శ్రీశ్రీ తను కలలుగన్న అభ్యుదయ సమాజాన్ని ఆవిష్కరించారు. ఆయన 42 సినిమాలకు పాటలు రాశారు. 1972లో ఆయన సాహిత్య అకాడమి అవార్డును మరియు 1977లో రాజ్యలక్ష్మి ఫౌండేషన్, చెన్నై వారిచే ప్రతిష్ఠాత్మక ‘‘రాజ్యలక్ష్మి అవార్డు’’ను పొందారు. వీటితోపాటు మరెన్నో అవార్డులు, సత్కారాలు, ఆయనను వరించాయి.

తన జీవిత కాలమంతా అభ్యుదయ మార్గంలో నడచిన నవయుగ కర్త శ్రీశ్రీ 1983వ సంవత్సరంలో అసువులు వీడారు. ఈ క్రింది కవిత ఆయన స్వహస్తాలతో రాయబడింది.


జయభేరి

నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధ నొక్కటి ఆహుతిచ్చాను!

నేను సైతం
విశ్వవృష్టికి
అశ్రువొక్కటి ధారపోశాను!

నేను సైతం
భువనఘోషకు
వెర్రిగొంతుక విచ్చి మ్రోశాను!

నేను సైతం
ప్రపంచాబ్జపు
తెల్లరేకై పల్లవిస్తాను!

నేను సైతం
విశ్వవీణకు
తంత్రినై మూర్ఛనలు పోతాను!

నేను సైతం
భువనభవనపు
బావుటానై పైకి లేస్తాను!

— ౦ — 2-6-1933.
శ్రీరంగం శ్రీనివాసరావు

©KTBS Not to be republished

# అభ్యాసం

## కొత్తపదాలు - చదవండి.

అభ్యుదయం; ఆవిష్కరించు; ఆర్థిక మాంద్యం; ఊర్రూతలూగించు; ప్రతిష్ఠాత్మక; ఫౌండేషన్; మహాప్రస్థానం; యుద్ధవాతావరణం;

## అర్థాలు

ప్రసిద్ధి = గొప్పపేరు పొందిన; మృత్యువు = చావు; ప్రతిభావంతుడు = తెలివైనవాడు.

## సూచన :

విద్యార్థులు ఇతరులు రాసిన రాతలను చదివి అర్థంచేసుకొనేటట్లు చేయించండి.

## ప్రశ్నలకు జవాబు రాయండి.

1. శ్రీశ్రీ పూర్తి పేరేమిటి ?
2. శ్రీశ్రీ ఎప్పుడు జన్మించారు ?
3. శ్రీశ్రీ మొదట రాసిన నవల పేరేమిటి ?
4. శ్రీశ్రీ ఎప్పుడు మరణించారు ?
5. శ్రీశ్రీ జీవితంలో గుర్తుంచుకోదగిన సంఘటన ఏది ?
6. శ్రీశ్రీకి లభించిన సన్మానాలు ఏవి ?
7. శ్రీశ్రీ ఎవరి ప్రభావంతో కవితారచనకు పూనుకున్నారు ?
8. శ్రీశ్రీ తలిదండ్రులెవరు ?

## ఖాళీలు పూర్తి చేయండి.

1. శ్రీశ్రీగారి తొలి కవితా సంపుటి ________________
2. శ్రీశ్రీ పసితనంలోనే ____________ రచన పట్ల ఆకర్షితులైనారు.
3. 1950లో శ్రీశ్రీగారు రచించిన కవితా సంపుటి ____________
4. తెలుగు సాహిత్యంలో శ్రీశ్రీ ప్రసిద్ధి పొందిన ________ కవి.

©KTBS Not to be republished

**జతచేయండి.**

| | | |
|---|---|---|
| 1950 | ⟶ | శ్రీశ్రీ మరణం |
| 1910 | ⟶ | మరో ప్రపంచం పిలిచింది |
| 1956 | ⟶ | మహాప్రస్థానం |
| 1983 | ⟶ | శ్రీశ్రీ జననం |

**సొంత వాక్యాలలో రాయండి.**

1. నిరుద్యోగం, 2. ప్రసిద్ధి, 3. జ్వరం, 4. తెలుగు

**పర్యాయ పదాలు**

అనారోగ్యం = జబ్బు, వ్యాధి

**కింది వాక్యాలలో నామవాచకాలను గుర్తించండి**

1. శ్రీశ్రీ జ్వరంతో మృత్యువాత పడ్డారు.
2. రాజ్యలక్ష్మి ఫౌండేషన్, చెన్నైవారిచే అవార్డు పొందారు.
3. ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జన్మించారు.

**కింది వాక్యాలను క్రమపద్ధతిలో పేర్చండి.**

1. 1956 లో శ్రీశ్రీ మరో ప్రపంచం పిలిచింది అన్న కవిత రాశారు.
2. శ్రీశ్రీ 1983లో చనిపోయారు
3. తొలిరోజులలో వీరసింహవిజయసింహ అనే నవల రాశారు.
4. 1910 ఏప్రిల్ 30వ తేదిన శ్రీశ్రీ జన్మించారు.

**ఇలా చేయించండి**

విద్యార్థులు తమ చేతిరాతలను మార్చుకొని చదివే విధంగా చేయండి. పాత జాబులు కూడా ఉపయోగించుకోండి.

✤ ✤ ✤ ✤

©KTBS Not to be republished

## పాఠం 10

# దేశప్రేమ

– రాయప్రోలు సుబ్బారావు

**సామర్థ్యం:** మాతృదేశం యొక్క గొప్పతనాన్ని గుర్తిస్తారు. దేశభక్తిని పెంపొందించుకుంటారు.

**విషయ పరిచయం:** ''జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపిగరీయసి'' అన్నారు పెద్దలు. అంటే జన్మనిచ్చిన తల్లి, జన్మభూమి స్వర్గం కంటే గొప్పవని అర్థం. ఎవరు ఎక్కడున్నా, తన దేశాన్ని గౌరవించాలని, దేశ గొప్పతనాన్ని పొగడాలని ఈ పద్యంలో చెప్పబడింది.



©KTBS Not to be republished

✤ 1. ఏదేశమేగినా ఎందు కాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము

2. ఏ పూర్వ పుణ్యమో ఏ యోగబలమో
జనియించినాడ వీస్వర్గ ఖండమున
ఏ మంచి పూవులన్ ప్రేమించినావో
నిను మోసె ఈ తల్లి కనక గర్భమున

✤ 3. లేదురా ఇటువంటి భూదేవియెందు
లేరురా మనవంటి పౌరులింకెందు
సూర్యుని వెలుతురుల్ సోకునందాక
ఓడల జెండాలు ఆడునందాక

4. అందాక గల యీ అనంత భూస్థలిని
మన భూమి వంటి చల్లని తల్లిలేదు
పాడరా! నీ తెన్గు బాలగీతములు
పాడరా! నీ వీర భావి భారతము

**భావం**

1. ఎక్కడికి వెళ్ళినా, ఎలాంటి అధికారాన్ని పొందినా, మాతృభూమి అయిన భారతదేశాన్ని పొగడుతూ, భారత జాతి గౌరవాన్ని నిలపాలి.

2. పూర్వజన్మ సుకృతం చేత, యోగబలంవల్ల, భారతదేశమనే స్వర్గ ఖండములో పుట్టాము. ఇలాంటి దేశం, మనలాంటి పౌరులు ఎక్కడాలేరు.

3. అందుకే ఈ భారత దేశాన్ని, భారతీయులను, ఓడలపై జెండాలు ఎగురుతున్నంత వరకు, సూర్యుడు ఉన్నంత వరకు పొగడుతూ భారతీయునిగా జీవించు.

© KTBS Not to be republished

4. అంతులేని ఈ భూమిలో మన భారత భూమిలాంటి చల్లని తల్లి లేదు, కాబట్టి మన దేశానికి సంబంధించిన గీతాలను పాడండి. అలాగే దేశానికి సంబంధించిన వీరగాధలను చెప్పండి.

## అభ్యాసం

**(1,3 పద్యాలను కంఠస్థం చేయండి.)**

### కొత్తపదాలు - చదవండి

కనకగర్భం; గౌరవం; పీఠం; పూర్వపుణ్యం; భూమిభారతి; భూస్థలి; భావి; భారతం; యోగబలం; స్వర్గఖండం.

### అర్థాలు

పీఠవము = అధికారం, హోదా; గౌరవము = మర్యాద; పూర్వ పుణ్యము = ముందు జన్మలో చేసిన మంచి వల్ల కలిగే ప్రయోజనం; యోగ బలము = తపస్సు వల్ల కలిగిన శక్తి; స్వర్గము = దేవలోకం; ఖండం= భాగం; కనకము = బంగారం; సూర్యుని వెలుతురుల్ = సూర్యుని కిరణాలు; సోకు = ప్రసరించు; అందాక = అంతవరకు; అనంత భూస్థలి = ఈ అనంతమైన భూమియందు.

### ప్రశ్నలు.

1. ఏ దేశం వెళ్ళినా ఏం చేయాలి ?
2. భారతదేశంలో జన్మించడానికి ఏది కారణం అని కవి భావన ?
3. సూర్యుని వెలుతురు సోకునందాక ఉండేది ఏవి ?
4. భరత భూమిలో పుట్టడానికి ఏది కారణం ?
5. భారతీయులుగా మీరు గర్వపడతారా ? ఏవిధంగా ?
6. భారతదేశం అంటె మీకు ఇష్టమా ? ఎందువలన ?

### వ్యతిరేక పదాలు రాయండి

గౌరవం ×

పుణ్యం ×

పొగడుట ×

©KTBS Not to be republished

**ఖాళీలను సరైన జవాబుతో నింపండి.**

1. మనభూమి వంటి చల్లని __________ లేదు
2. నిను మోసె ఈ తల్లి కనక __________
3. ఓడల __________ ఆడునందాక
4. పొగడరా నీతల్లి __________

**కింది పద్యాలను పాదభంగం లేకుండ పూర్తిచేయండి.**

లేదురా ఇటువంటి -------------

--------------------------

--------------------------

----------------- ఆడునందాక.

అందాకగల -----------------

--------------------------

--------------------------

---------------- భావి భారతము.

**మాదిరిలా రెండు ప్రాస పదాలు రాయండి.**

మాదిరి : మోసె = పూసె, కాసె

1. చల్లని = __________ __________
2. తల్లి = __________ __________
3. నిండు = __________ __________

✻✻✻✻✻

©KTBS Not to be republished

## పాఠం 11

# వర్షం (గేయం)

**సామర్థ్యం:** పాఠ్యపుస్తకం చదివిన తరువాత అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పడం.

**విషయ పరిచయం:** ఆరు ఋతువులలో వర్ష ఋతువు ఒకటి. వర్షం ప్రకృతిలోని అనేక అంశాలతో చేరి చివరికి ఎలా మిగులుతుందో తెల్పుతుంది ఈ గేయం.

©KTBS Not to be republished

వచ్చిందండి వచ్చింది
జోరుగ వర్షం వచ్చింది

నింగి నేలను కలిపింది
పిల్లా పాపను పిలిచింది

భూమి బుట్టా తడిపింది
వాగూ వంకా పారింది


నేలకు దప్పిక తీర్చింది
ఎండల వేడిని ఆపింది



బావులు నదులూ చేరింది
తాగే నీటిని కూర్చింది

డ్యాములన్నిటిని నింపింది
కరెంటు కోతను తీర్చింది

పొలాన్ని హలాన్ని కలిపింది
పంటలు పైరులనిచ్చింది



కూలీ నాలీ పెంచింది
అందరి ఆకలి బాపింది

భూమి పొరలకు జారింది
అంతర్జలంగ మారింది

జీవన గంగై నిలిచింది
భావి తరాలకు మిగిలింది

## అభ్యాసం

### కొత్త పదాలు - చదవండి

అంతర్జలం; జీవనగంగ; డ్యాము; నింగి; పొరలు; భావితరాలు; వర్షం; వంక; వాగు; హలం;

### అర్థాలు

నింగి = ఆకాశం; హలం = నాగలి (పొలం దున్నడానికి రైతులు వాడే పరికరం); బాపింది = తీర్చింది; అంతర్జలం = భూమి లోపల ఉండే నీరు;

### ఈ గేయాన్ని కంఠస్థం చేయించండి.

### ప్రాస పదాలు

పొలం – హలం

జారింది – మారింది

(మరికొన్నిటిని పిల్లల చేత గుర్తింపచేసి రాయించండి)

©KTBS Not to be republished

## జంట పదాలు

భూమి బుట్టా

కూలి నాలి

(మరికొన్నింటిని పిల్లల చేత గుర్తింపచేయండి)

## ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబు రాయండి

1. నింగి నేలను ఎవరు కలిపారు ?
2. వర్షం ఎవరి దప్పిక తీర్చింది ?
3. వర్షం ఎవరి కోసం మిగిలింది ?
4. వ్యవసాయం చేసేవారిని ఏమని పిలుస్తాం ?
5. నీరు ఎక్కడికి జారుతుంది ?
6. ఏవి నిండితే మనకు త్రాగునీరు దొరకుతుంది ?

## వ్యాస రూప ప్రశ్నలు

1. వర్షం అంటె మీకు ఇష్టమా ? ఎందువల్ల ?
2. వర్షం రాకపోతే ఏం జరుగుతుంది ? వివరించండి.

## సొంత వాక్యాలలో ఉపయోగించండి

1. దప్పిక, 2. కరెంటు, 3. వర్షం, 4. ఆకలి

## సరి, తప్పులు గుర్తించండి

1. వాన ఎండల తాకిడి పెంచింది ( )
2. వాన పొలాన్ని హలాన్ని కలిపింది ( )
3. జీవన గంగై నిలిచింది వాన ( )

©KTBS Not to be republished

**జతచేయండి**

| | | |
|---|---|---|
| పొలము | – | భావితరాలకు |
| డ్యాము | – | అంతర్జలం |
| పొరలు | – | పైరులు |
| జీవనగంగ | – | కరెంటు |
| | – | కూలీనాలి |


**ఖాళీలను సరైన జవాబుతో నింపండి.**

1. భూమి బుట్టా ________________
2. పొలాన్ని ________________ కలిపింది
3. పిల్లా పాపను ________________
4. నింగి ________________ తడిపింది
5. కరెంటు కోతను ________________

**ఇలా చేయండి**

* పిల్లలకు ఇష్టమైన అంశాలపై చిన్న చిన్న వ్యాసాలు రాయించండి / చెప్పించండి.

*పిల్లలచే చిన్న చిన్న కవితలు రాయించండి, ఆసక్తిని కలిగించండి.



©KTBS Not to be republished


## పాఠం 12

# అతిథి సత్కారం

**సామర్థ్యం** : సుమారు 5000 పదాలను చదివి గ్రహించడం.

**విషయ పరిచయం**: "అతిథిదేవోభవ" అని పెద్దలమాట. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆదుకుంటె అంతకంటే ఆనందం మరొకటి లేదు. ఈ సత్యాన్ని తెలియజేసేదే ఈ పాఠంయొక్క సారాంశం.

పూర్వం రామనాథపురం అనే గ్రామంలో రామయ్య అనే పేదవాడు నివసించేవాడు. అతనికి భార్య, నలుగురు పిల్లలు వుండేవారు. పొట్టకూటి కోసం ప్రతిరోజు అడవికి వెళ్ళి ఎండు కట్టెలు కొట్టుకొని వాటిని అమ్మి జీవనం సాగించేవాడు. అతడు ఒకనాడు కట్టెలు కొట్టడానికి అడవికి వెళ్ళాడు. సాయంత్రమైంది కాని తనకు కావలసిన ఎండు కట్టెలు మాత్రం దొరక లేదు. పొద్దు మునిగింది. ఆ పూట అతడు అడవిలోనే గడపాల్సి వచ్చింది. విధిలేక ఒక చెట్టు కింద నడుం వాల్చాడు. అతని దగ్గర తినడానికి గాని, కప్పుకోవడానికి గాని ఏమి లేకపోయింది. ఉన్నట్లుండి మేఘాలు కమ్మాయి. కనుమూసి తెరచేలోపల వడగళ్ళ వాన ప్రారంభమైంది. పూర్తిగా తడిసి పోయాడు రామయ్య. కొంత సేపటికి వర్షం నిలిచి పోయింది.



©KTBS Not to be republished

అతనికి ఆకలి నకనకలాడింది. చలికి గజగజ వణికాడు. చెట్టు మీద గూడు కట్టుకొని కాపురం చేస్తున్న పావురాల జంట, రామయ్య దినావస్థ చూసి, మగపావురం ఆడపావురంతో, "ఈ మనిషి మనకు శత్రువు నిజమే కాని, ఈ మన చెట్టు కిందకు వచ్చి మనకు అతిథి అయ్యాడు. "అతిథి దేవో భవ" అన్నారు కదా పెద్దలు, అతన్ని ఆదరించడం మన కర్తవ్యం. చలి మరింత ఎక్కువవుతూవుంది. అతను రాత్రంతా ఇలానే వుంటే, చలి బాధకు తట్టుకోలేక చనిపోవడం ఖాయం. అతడు చనిపోతే ఆపాపం మనకు అంటుకుంటుంది. మనం ఇప్పుడు అతన్ని చలి నుండి కాపాడాలి" అని అనింది. అందుకు ఆడపావురం సరే అంది.

పావురాలు తాము కష్టపడి కట్టుకొన్న గూటిని కిందికి పడవేశాయి. చిన్నచిన్న కట్టె పుల్లల్ని తమ ముక్కులతో కరచుకొని వచ్చి కిందికి పడవేశాయి. కొంచెం సేపయిన తర్వాత ఆడపావురం ఎగిరిపోయి ఎక్కడినుంచో చిన్న కొరివిని తెచ్చి, ఆ కట్టెపుల్లల మీద పడవేసింది. కట్టెపుల్లలు రగులుకొని మండసాగాయి. కట్టెలు కొట్టేవాడు మరిన్నిపుల్లలు పోగుచేసి మంటలో వేశాడు. మంటవల్ల చలి నుండి బయటపడ్డాడు.

అతనికి బాగా ఆకలివేసింది. మంట వెలుగులో తినడానికి ఏమైనా దొరకుతుందేమో అని అటూ ఇటూ చూడసాగాడు. అతను ఆకలితో అల్లాడి పోతున్నాడు. ఇదంతా చూసిన ఆడపావురం, మగపావురంతో "అతిథి సాక్షాత్తు భగవంతుని స్వరూపం. ఇంటికి వచ్చిన అతిథుల ఆకలి దప్పులు తీర్చకపోతే పాపం వస్తుంది. ఇతను ఈరోజు మన అతిథి, పాపం ఆకలితో బాధ పడుతున్నాడు. ఇతని ఆకలి తీర్చడానికి మనవద్ద ఏముంది ? నేను మండుతున్న నిప్పులో దూకుతాను, "పరోపకారార్థమిదం శరీరం" అని కదా పెద్దలు అన్నారు. అతడు నా మాంసం తిని తన ఆకలి తీర్చుకుంటాడు అని ఆడపావురం చెట్టుపై నుండి గభాలున నిప్పుల్లో దూకింది. అప్పుడు మగపావురం తనలో తాను "ఈ కొద్దిపాటి ఆహారంతో ఈ అతిథి ఆకలి తీరుతుందా ? నేను కూడా మంటల్లో పడి నాశరీరాన్ని అతనికి ఇస్తాను". అని అనుకుని మరుక్షణమే మంటలోనికి దూకింది.

©KTBS Not to be republished



రామయ్య అడవిలో పావురాలు చేసిన సహాయానికి, ప్రాణ త్యాగానికి ముక్కు మీద వేలు వేసుకున్నాడు. ఆనాటి నుండి పావురాళ్ళను ఆదర్శంగా తీసుకొని ఇతరులకు తన వంతు సహాయం చేయాలని సంకల్పించుకొన్నాడు.

నీతి : "అతిథి దేవోభవ ..... మానవ సేవే మాధవ సేవ."

Not to be republished

# అభ్యాసం

## కొత్తపదాలు - చదవండి

అతిథి; ఆకలిదప్పులు; కొద్దిపాటి; కొరివి; నడుం వాల్చాడు; నకనకలాడింది; పరోపకారం; ప్రాణత్యాగం; పొట్ట కూటి కోసం; పోగుచేసి; మేఘాలు; సంకల్పం; సాక్షాత్తు;

## అర్థాలు

కూటికోసం = అన్నం కోసం; అతిథి = అనుకోకుండా ఇంటికి వచ్చేవాడు; కర్తవ్యం = పని; కొరివి = మండే కర్ర; సంకల్పం= ప్రతిజ్ఞ; గభాలున = వెంటనే;

## ఒక వాక్యంలో జవాబు రాయండి.

1. రామయ్యకు ఎంత మంది పిల్లలు ?
2. రామయ్య ప్రతి రోజు ఎక్కడికి వెళ్ళేవాడు ?
3. రామయ్య ఏఊరిలో ఉండేవాడు ?

## రెండు, మూడు వాక్యాలలో జవాబులు రాయండి.

1. రామయ్య ప్రతి రోజు ఏమి చేసేవాడు ?
2. రామయ్య అడవిలో ఎందుకు నిద్రించవలసి వచ్చింది ?
3. రామయ్య ఏమని సంకల్పించుకున్నాడు ?
4. అతిథి సత్కారం పాఠం ద్వారా మీరు నేర్చుకొన్న నీతిని మీ మాటల్లో రాయండి.

## సరి, తప్పు గుర్తించండి.

1. రామయ్య ప్రతి రోజు అడవికి వెళ్ళేవాడు. ( )
2. రామయ్య అడవి నుండి పచ్చికట్టెలు తెచ్చేవాడు. ( )
3. రామయ్యను చూచి పావురాళ్ళకు జాలివేసింది. ( )
4. రామయ్య పావురాళ్ళను చంపి తిన్నాడు. ( )

©KTBS Not to be republished

**సొంత వాక్యాలలో రాయండి.**

1. పొట్టకూటికోసం  2. జీవనం  3. కర్తవ్యం
4. గజగజ వణకు  5. బాధపడు  6. ఆకలిదప్పులు

**జంట పదాలతో ఖాళీలను నింపండి.**

ఉదా: అతను గడగడ వణికాడు

1. పాము__________ పాకింది.
2. వర్షం __________ పడింది.
3. పాపాయి __________ నవ్వింది.
4. నూనె __________ కాగింది.
5. ముత్యం __________ మెరిసింది.
6. పళ్ళు __________ కొరికాడు.

**గుంపుకు చెందని పదాన్ని వేరుచేయండి.**

1. పుల్లలు, చెట్టు, ఆకులు, అగ్ని
2. అడవి, పక్షులు, మంట, చెట్లు
3. రాత్రి, చీకటి, చంద్రుడు, సూర్యుడు

**వ్యతిరేక పదాలు రాయండి.**

చీకటి × వెలుగు

ఉపకారం ×

ధర్మం ×

**ఇలా చేయండి**

విద్యార్థులలో స్నేహం, ప్రేమ, త్యాగం, సహకారం వంటి విలువలను పెంపొందించండి. మూల్యాంకనం చేయండి.

* * *

©KTBS Not to be republished

పాఠం 13

# తోలుబొమ్మలాటలు

**సామర్థ్యం:** అపరిచిత సన్నివేశాలలోని సంభాషణలు విని అర్థం చేసుకోవడం.

**విషయ పరిచయం:** తోలుబొమ్మలాటల పుట్టు పూర్వోత్తరాలు, స్థితిగతులు ఈ పాఠంలో వివరించబడింది.

©KTBS Not to be republished

అతి ప్రాచీన కాలం నుంచీ బొమ్మలాట ప్రసిద్ధ జానపద వినోద కాలక్షేపంగా ప్రాచుర్యంలో ఉంది. బొమ్మలాటల ప్రసక్తి శాసనాల్లోను, సాహిత్యంలోను కనిపిస్తుంది. పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్ర బొమ్మలాటలను గురించి ప్రస్తావించిన ప్రథమ గ్రంథంగా చెప్పబడుతోంది.

బొమ్మలాటలు ముఖ్యంగా కొయ్య (కర్ర లేదా కట్టె) బొమ్మలాటలు, తోలుబొమ్మలాటలని రెండు రకాలు. ఉత్తర భారతదేశం కొయ్య బొమ్మలాటలకు, ఆంధ్రదేశం తోలుబొమ్మలాటలకు ప్రసిద్ధి చెందినవయితే, కర్నాటక ఈ రెండు రకాల ఆటలకు ప్రసిద్ధి చెందింది.

తోలుబొమ్మలాటలు ఆంధ్రుల జానపద కళారూపం. ఇది తెలుగువారి ఖ్యాతిని ఖండ ఖండాంతరాలకు వ్యాపింపచేసింది.

తోలుబొమ్మలాటల పుట్టుక స్థానం మహారాష్ట్రమనీ, ఆంధ్రదేశమనీ అభిప్రాయ భేదాలు ఉన్నాయి. ఆంధ్రదేశంలో బొమ్మల ప్రదర్శకులు చాలావరకు మరాఠీ వాళ్ళేకావడం వల్ల ఈ కళారూపం మహారాష్ట్రులదే అని భావించడం జరిగింది. అయితే ఆంధ్రదేశంలో తూర్పుగోదావరి జిల్లాలో మహారాష్ట్ర సంపర్కం ఏమాత్రం లేని ఆంధ్రులు తోలుబొమ్మలాటల వారుగా ప్రసిద్ధిచెంది ఉండడం కనిపిస్తుంది. బొమ్మలాటలమీద పరిశోధన గావించిన పి. వెంకటరమణ మూర్తిగారు ఈ కళకు పుట్టిల్లు ఆంధ్రదేశమనే అభిప్రాయపడ్డారు.

రాయలసీమలో తోలుబొమ్మలాటల్ని ఆడించేవారిని 'ఆరే' వాళ్ళంటారు. కన్నడ దేశంలో తోలుబొమ్మలాటల్ని ఆడించేవాళ్ళను "కిళ్ళేక్యాతరు" లేక "సిళ్ళేక్యాతరు" అంటారు. 'కేతిగాడు' అనే పాత్ర మనకు పరిచయమైనదే. 'కొంటె కోణంగి' బొమ్మకు రాయలసీమలో 'కిల్లేగిత్తిరి' వాడనే పేరుంది.

ఊరి చావళ్ళలో, ఆరుబయట వేదికలమీద తోలుబొమ్మలాట ప్రదర్శన జరుగుతుంది. మూడు ప్రక్కలా మూయబడ్డ పందిరి వేస్తారు. నాలుగో పక్క (ముందువైపు) బొమ్మలు తెరమీద జారి పడిపోకుండా వుండేవిధంగా ఈ తెరని వాలుగా అమర్చుకొంటారు. లోపల ప్రక్క తెరను ఆనుకొని ఒక పెద్ద బల్ల. ఆ బల్లమీద వరుసగా ఆముదపు దీపాలుంచుతారు. దీపాలకాంతి తగ్గకుండా ఉండడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారు. కాంతి తగ్గితే బొమ్మలు మసక బారి నట్లుగా కనిపిస్తాయి కనుక, ఈ దీపాల కాంతికి అధిక ప్రాధాన్యం కనిపిస్తుంది. తెరమీద బొమ్మలుంచి, దాని వెనుక అఖండదీపాలు వెలిగిస్తే చీకట్లో కూర్చున్న ప్రేక్షకులకు ఈ బొమ్మలు సజీవాలుగా కనిపిస్తాయి. పురుష పాత్రల వెనుక మగవాళ్ళు, స్త్రీ పాత్రల వెనుక ఆడవాళ్ళు ఉంటారు. వీళ్ళు తమ కంఠధ్వనితో ఆయా పాత్రలకు మాట్లాడుతూ బొమ్మతో అభినయం చేయిస్తారు. ఆట రాత్రి రెండవ జాము ప్రారంభమై, తెల్లవారుజాము వరకు కొనసాగుతుంది. ప్రేక్షకులు విసుగు చెందకుండా ఉండడానికి, నిద్రమత్తు పోగొట్టడానికి ఆట మధ్యలో ప్రవేశించే జుట్టు పోలిగాడు, బంగారక్క, అల్లాటప్పాగాడు, కేతిగాడు మొదలైన హాస్యపాత్రలు చతురోక్తులతో సమాజంలోని కుళ్ళును పెళ్ళగించి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తారు.



బొమ్మలాటలో ప్రధానమైనవారు సూత్రధారుడు. తెర లోపలఉండి ప్రదర్శనను వరుస క్రమంలో నడిపేబాధ్యత సూత్రధారుడిదే. తక్కినవాళ్ళు ఇతనిని

©KTBS Not to be republished

అనుసరిస్తారు. మొదట విఘ్నేశ్వరుణ్ణి, తర్వాత సరస్వతి మొదలైన దేవతలను ప్రార్థించి ఆట ప్రారంభిస్తారు.

తోలుబొమ్మలాటల్ని ఆడించేందుకు వీలుగా ఒక వెదురు బద్దను బొమ్మకు మధ్యభాగంలో కడతారు. ఈ బొమ్మల్ని ఆడించడానికి ఓర్పు, నేర్పు చాలా అవసరం. లేకపోతే మనిషి నీడ తెరమీద పడుతుంది. ఒక చేతిలో బొమ్మను పట్టుకొని, మరోచేత్తో చిన్న కొంకిగల బద్దను పట్టుకొని బొమ్మచేతులకు తగిలించి సంభాషణల ప్రకారం బొమ్మల్ని కదిలించాల్సివుంటుంది.

తోలుబొమ్మలాట చిత్రకళ, ఆట, సాహిత్యం, గాత్ర సంగీతం, వాద్యసంగీతాల సమాహారకళ. బొమ్మలనాడించేవారు తెరవెనుక ఉండి పద్యాలు, పదాలు, దరువులు చెపుతూ ఆయా పాత్రలకు తగినట్టుగా సంభాషణలు, సంధి వచనాలు పలుకుతూ కథను నడిపిస్తారు. గద్య పద్యాలలో పద్యానికే అధిక ప్రాధాన్యం. తోలుబొమ్మల్ని తయారు చేయడానికి దుప్పి, జింక, మేక, గొర్రె చర్మాలను ఉపయోగిస్తారు. ముందుగా తోలును పారదర్శకంగాచేసి రేఖలను గీచి కత్తిరిస్తారు. వాటికి రంగుల్ని వేస్తారు. ప్రధాన పాత్రలకు జింక చర్మాన్ని, తక్కిన పాత్రలకు గొర్రె, మేక చర్మాలను ఉపయోగిస్తారు. జిగురుపూసి, దారం పురిపెట్టి బొమ్మల అవయవాలను కీళ్ళదగ్గిర కలిపి కుడతారు. బొమ్మలు కొన్ని మనకు అభిముఖంగానూ, పార్శ్వముఖంగాను ఉంటాయి.

బొమ్మలాటల్ని ప్రదర్శించడంలో కొన్ని కొన్ని నమ్మకాలు కనిపిస్తాయి. ఉత్తర గోగ్రహణం కథను చెప్పిస్తే వర్షాలు కురుస్తాయని, వర్షాభావం ఉన్న ప్రాంతాల్లో ఈ ఆటల్ని ఆడించడం కనిపిస్తుంది. నేటికీ తూర్పు గోదావరి మండలంలో శ్రీ ధేనువుకొండ వెంకయ్య రచించిన ఉత్తర గోగ్రహణాన్ని, విరాటపర్వాన్ని ప్రదర్శింపచేస్తారు. ఊరికి పట్టిన పీడలు విరగడయిపోతాయని కూడా జానపదులు నమ్మి తోలుబొమ్మలాటల్ని ఆడింపజేస్తారు.

©KTBS Not to be republished

బొమ్మలాట వాళ్ళ పేరుతో బళ్ళారి జిల్లాలో బొమ్మలాటపల్లి అనే గ్రామం ఉండడం బొమ్మలాటల ప్రాచుర్యాన్ని చెప్పక చెబుతుంది. నేటికాలంలో తోలు బొమ్మలాటల ప్రదర్శకుల పరిస్థితులు అధ్వాన్నంగా కనిపిస్తున్నాయి. ఈ కళాకారులను తగిన విధంగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అభ్యాసం

### కొత్తపదాలు - చదవండి

అధ్వాన్నం; కన్నడదేశం; కంఠధ్వని; కాంతి; కళారూపం; కాలక్షేపం; ఖండం; ఖ్యాతి; ఖండ ఖండాంతరాలు; చతురోక్తులు; జానపదం; తెల్లవారుజాము; ప్రసక్తి; ప్రాచీనకాలం; ప్రాచుర్యం; ప్రేక్షకులు; మసకబారు; రాయలసీమ; విసుగు చెందు; సాహిత్యం; సూత్రధారుడు; సమాహారకళ; శాసనం.

### అర్థాలు

ఖండాంతరం = వేరేప్రాంతం; పరిశోధన = క్రొత్త విషయం కనుగొనుట; రెండవజాము = రాత్రి 10 గంట తరువాత; చతురోక్తులు = హాస్యంతో కూడిన మాటలు; సూత్రధారుడు = కథను నడిపించేవాడు (మార్గదర్శి); చావళ్ళు = గ్రామస్థులు కాలక్షేపానికి కలిసే చోటు

### వ్యతిరేక పదాలు రాయండి

ఖ్యాతి × ____________

పుట్టిల్లు × ____________

సజీవులు × ____________

విశ్వాసం × ____________

### కలిపి రాయండి

శాసనము + లు = శాసనాలు

కడుపు + ఉబ్బు = కడుపుబ్బు

©KTBS Not to be republished

**ఒక వాక్యంలో జవాబు రాయండి.**

1. రాయలసీమలో తోలుబొమ్మలాట ఆడించేవారిని ఏమంటారు ?
2. దీపాలు ఎక్కడ ఉంచుతారు ?
3. పురుష పాత్ర వెనుక ఎవరు ఉంటారు ?
4. బొమ్మలాటవారి పేరుతోగల గ్రామం ఏ జిల్లాలో ఉంది ?

**వ్యాస రూప ప్రశ్నలు.**

1. తోలుబొమ్మలాట ఆడే స్థలం ఏ విధంగా ఉంటుంది ?
2. బొమ్మల్ని ఏ విధంగా తయారు చేస్తారు ?
3. తోలుబొమ్మలాటల్లో నవ్వించే పాత్రలగురించి తెల్పండి.

**మాదిరిలా రాయండి.**

బొమ్మ – బొమ్మలు
సంధి –
ఆట –
జిల్లా –
స్త్రీ –
వరుస –
పేరు –

**ఖాళీలను సరైన జవాబుతో నింపండి.**

1. తోలుబొమ్మలాటలో గద్యపద్యాలలో__________ కే అధిక ప్రాధన్యం
2. తోలుబొమ్మలాటలు రాత్రి __________ ప్రారంభిస్తారు.
3. తోలుబొమ్మలాట ఆంధ్రుల __________ కళారూపం.
4. తోలుబొమ్మలాటలో __________ కాంతికి అధిక ప్రాధన్యం ఉంటుంది.

**ఇలా చేయించండి**

గొప్పవారి సంభాషణలు, సందేశాలు వినిపించి, మౌఖికంగా / రాతద్వారా వారి అవగాహనను తెలుసుకోండి.

©KTBS Not to be republished


# పాఠం 14

## ఇంద్రధనుస్సు (పద్యభాగం)

– సమతారావు

**సామర్థ్యం:** పరిచిత విషయాలను గురించి అనర్గళంగా, సహజంగా మాట్లాడడం.

**విషయ పరిచయం:** వర్షాకాలంలో ప్రకృతి సౌందర్యాన్ని ఇనుమడింపజేసే అపురూపమైన వర్ణచిత్రం ఇంద్రధనుస్సు. దాని రంగులు, సౌందర్యం గురించి ఈ పాఠంలో వివరించబడింది.



©KTBS Not to be republished

1. ఎంత చక్కని ధనుస్సు ! ఏడురంగుల ధనుస్సు !
ఎంత జూచిన మనస్సు తనవితీరని ధనుస్సు ! !
నింగికి నేలకు ఒకటిగా నిలిచింది
అవని ఆకాశముల వంతెనగా వెలసింది ! !

2. అర్జునుని గర్జించు గాండీవమా ! కాదు;
రాముడు విరిచిన శివధనుస్సా ! కాదు;
ఇంత వింత ధనస్సు ఈ జగతిలో లేదు;
వింత పురుషుండెవడో మింట సంధించాడు ! !

*3. ఏలోహ నిర్మితమొ ! ఏ వింత తంత్రమో !
నారిజాడయెలేదు; బాణమా ! కానరాదు
ఏరీతి వంగెనో ఎరుగజాలము విల్లు
ఆకాశమంతటను అలముకొన్నది సొంపు ! !

4. విల్లు విరిసిన చాలు వానల్లు కొనసాగు
విల్లు వెలసిన చాలు జల్లువానలు ఆగు
వానరాకడ విల్లు, వానపోకడ విల్లు
విలువల్లుగల విల్లు సొగసులకు పుట్టిల్లు ! !

©KTBS Not to be republished

5. ఇంద్రజాలంబనుచు హరివిల్లిదే యనుచు
కట్టు కథలెన్నెన్నొ పుట్టుకొని వచ్చాయి
ఇంద్రజాలము కాదు; కాదోయి హరివిల్లు
సూరీడు కిరణాల ఘనగారడీ విల్లు !!

*6. అందాలు చిందించు అంబరపు సిగపువ్వు
అనంద మొలకించు గగని భూమిని నవ్వు
ఏమైన కానిండు అది జగత్తుకు విందు
మనసార తిలకించి మురిసెదము రారండు.

## అభ్యాసం

**కొత్తపదాలు-చదవండి.**

అవని; అంబరం; ఇంద్రజాలం; ఇంద్రధనుస్సు; గర్జించు; గాండీవం; ధనుస్సు; నారి; మురియు; విల్లు;

**అర్థాలు**

ధనుస్సు = విల్లు; జగతి = ప్రపంచం; ఇంద్రజాలం = కనికట్టు విద్య; జల్లు = తుంపర్లు; అలుముకొను = క్రమ్ముకొను;

**నానార్థాలు**

అంబరం = ఆకాశం, వస్త్రం, మిన్ను

నారి = స్త్రీ , వింటిత్రాడు

©KTBS Not to be republished

**వీటిలోని నామవాచకం, క్రియా పదాలను తెలుపండి**

1. సౌమ్య గులాబి మొక్కను నాటింది.
2. కోయిల పాట పాడింది.
3. గోపి మల్లెతీగలు పెంచాడు.
4. వర్షం వచ్చినప్పుడు ఇంద్రధనుస్సు ఏర్పడుతుంది అని సీత చెప్పింది.

**ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబు రాయండి**

1. ఇంద్రధనుస్సు ఎప్పుడు కనిపిస్తుంది ?
2. ఇంద్రధనుస్సులో ఎన్ని రంగులు వుంటాయి ?
3. ఇంద్రధనుస్సు ఏర్పడితే ఏది ఆగుతుంది ?
4. అర్జునుడి విల్లు పేరేమిటి ?

**ప్రాసపదాలు**

పువ్వు – నవ్వు
విల్లు – పుట్టిల్లు
సాగు – ఆగు
కాదు – లేదు
నిలిచింది – వెలసింది

**ఖాళీలు సరైన జవాబుతో నింపండి**

1. వింత పురుషుండెవడో __________ సంధించె.
2. అవని __________ ల వంతెనై వెలసింది.
3. సూరీడు కిరణాల __________ విల్లు.
4. మనసార __________ మురిసెదము రారండి.
5. అర్జునుని విల్లు పేరు__________

* * *

©KTBS Not to be republished

## పాఠం 15

# ప్రభుభక్తి (నాటిక)

**సామర్థ్యం:** నాటకం, చర్చా పోటీలలో పాల్గొనడం.

**విషయ పరిచయం:** విజయనగర సామ్రాజ్య శిల్పి, శిల్పాచార్యుడు ధనాశకులోనై కోట రహస్యాలను శత్రువులకు చేరవేయబోగా, దేశ ద్రోహానికి పాల్పడుతున్నందుకు భర్త అని కూడా తలంచక, అతనిని అంతమొందించిన ఆదర్శ పత్ని వృత్తాంతం ఈ నాటిక భాగం.

(తెర తీయబడింది)



©KTBS Not to be republished

నేపథ్యం : విజయనగర సామ్రజ్యాధినేత శ్రీ కృష్ణదేవరాయలు తన ఏకాంత మందిరంలో దీర్ఘాలోచనలో ఉన్నారు. ఇంతలో మహామంత్రి తిమ్మరుసు అక్కడికి వచ్చారు.

| | | |
|---|---|---|
| తిమ్మరుసు | : | ప్రభువులకు అభివాదం ! |
| శ్రీకృష్ణదేవరాయలు | : | అభివాదం అప్పాజీ (మళ్ళీ ఆలోచనలో పడ్డాడు). |
| తిమ్మరుసు | : | ప్రభువులు ఏదో దీర్ఘాలోచనలో ఉన్నట్లున్నారు ? |
| శ్రీకృష్ణదేవరాయలు | : | (తిమ్మరుసు వైపు తిరిగి) అవునప్పాజి. మనకోట శత్రుదుర్భేద్యమైనదని, విజయనగరం వైపు కన్నెత్తి చూడడానికి కూడా శత్రువులు సాహసించలేదు, కాని ఈమధ్య మన కోటరహస్యాలు శత్రువులకు తెలుస్తున్నాయని నాకు అనుమానంగా వుంది. |
| తిమ్మరుసు | : | ఆ విషయం గురించి మాట్లాడాలనే వచ్చాను ప్రభు. బహమనీ సుల్తానులు మనపై దండెత్తి రావాలనే ఆలోచనలో ఉన్నట్లు వేగుల ద్వారా తెలిసింది. |
| శ్రీకృష్ణదేవరాయలు | : | అవునా అప్పాజి ! మరి మన కర్తవ్యం ? |
| తిమ్మరుసు | : | అరివీరభయంకరులైన శత్రువులతో సైతం పోరాడి గెలవగల సమర్థులు మనవారు. అదికాదు మనం కలవరపడాల్సిన విషయం. మనకోట రహస్యాలు శత్రువులకెలా తెలుస్తున్నాయన్నదే ప్రభు. |
| శ్రీకృష్ణదేవరాయలు | : | నిజమేనప్పాజి..... |
| తిమ్మరుసు | : | ప్రభూ ! మన కోట రహస్యాలు మీకూ నాకూ, మన శిల్పి శిల్పాచార్యులకు తప్ప మరెవ్వరికి తెలియవు. అందుకనే శిల్పాచార్యుని కదలికలపై నిఘా ఏర్పాటు చేశాను. ఈ రోజు రాత్రికి మనం స్వయంగా అతనిని గమనిద్దాం. |
| శ్రీకృష్ణదేవరాయలు | : | అలాగే అప్పాజీ |

(తెర పడింది)

* * *

©KTBS Not to be republished

(తెర లేచింది)

శిల్పాచార్యుని ఇల్లు....మసక చీకటి.... తలుపులు తట్టిన శబ్దం....

వ్యక్తి : (లోగొంతుతో) శిల్పాచార్యా....హారె శిల్పాచార్య....

శిల్పాచార్యుడు : ఎవరూ....ఇదిగో వస్తున్నా....(తలుపు తీసిన శబ్దం)

వ్యక్తి : (మంద స్వరంతో) హారే మిత్రమా ! నేను....సుల్తాను దగ్గర్నుంచి వచ్చాను

శిల్పాచార్యుడు : ఓ...నీవా ! రా...రా...(తలుపు మూసాడు)

వ్యక్తి : సుల్తానుకు నీవు అందజేస్తానన్న మీ కోట రహస్యాలు ఇంకా అందలేదట అందుకే నన్ను పంపాడు. ఇదిగో నీకివ్వమని సుల్తాను ఈ రూకలు పంపాడు (సంచి అందించాడు)

శిల్పాచార్యుడు : (సంచి అందుకుని) వీలుపడక పంపలేదు. ఈ రోజు రాసి రేపు ఎలాగైనా పంపుతాను. ఎవరి కంట పడకుండా వెళ్ళిపో...ఊ...పో... (అతను వెళ్ళిపోయాడు-తలుపుమూసి-మూట దాచాడు శిల్పాచార్యుడు. చిన్న దీపం వెలిగించుకుని ఏవో పత్రాలు రాసి, ఒక పెట్టెలో దాస్తున్నాడు. ఇంతలో కీర్తిమతి అతని భార్య వచ్చింది)

కీర్తిమతి : నాథా ఏమిటండి ఆ పత్రాలు ? అంత భద్రంగా దాస్తున్నారు... ?

శిల్పాచార్యుడు : (తడబడుతూ) ఆ...హాహా....అవా....ఏమి లేవు....అదిసరేగాని చాలా పొద్దుపోయింది నువ్వెళ్ళి పడుకో....వెళ్ళు....వెళ్ళు.... (ఆమెను బలవంతగా పంపించి, తానూ మంచంపై నడుం వాల్చాడు)

(తెర పడింది)

* * *

©KTBS Not to be republished

(తెర దించివుంది)

(తెర ముందు నుంచి మారువేషాలలోవున్న రాయలు, తిమ్మరుసు మెల్లగా మాట్లాడుకుంటూ పోతున్నారు)

తిమ్మరుసు : ప్రభూ ! అదిగో అదే మన శిల్పాచార్యుని ఇల్లు. వెళ్ళి గమనిద్దాం రండి.

శ్రీకృష్ణదేవరాయలు : పదండి అప్పాజీ (ఇద్దరూ నిష్క్రమించారు)

(తెర లేచింది)

(శిల్పాచార్యుని ఇల్లు. ఒక ప్రక్క మంచంపై శిల్పాచార్యుడు గాఢనిద్రలో ఉన్నాడు...తిమ్మరుసు, రాయలు ఓ మూల తెరలోంచి తొంగిచూస్తున్నారు. మరొక ప్రక్క పడుకునివున్న కీర్తిమతి లేచి, పక్కనేవున్న కొడుకును మెల్లగా లేప సాగింది)

కీర్తిమతి : (మెల్లగా) నాయనా....ఒరే రంగాచార్యా...లేవరా, లే నాయనా లేవరా....

కొడుకు : ఊ......ఏమిటమ్మా.... ?

కీర్తిమతి : అరవకురా...లే...లే (ఆవలిస్తూ లేచి కూచున్నాడు) చప్పుడు కాకుండా వెళ్ళి మీ నాన్న...(శిల్పాచార్యుడు మంచంపై పొర్లాడుతాడు) మీనాన్న మంచం దగ్గరున్న పెట్టెలోని పత్రాలు తీసుకురా....వెళ్ళు.... వెళ్ళు....ఊ

కొడుకు : ఇంత రాత్రిలో ఏంటమ్మా ఇది. నాకు నిద్రవస్తుంది రేపు పొద్దున్నే తెస్తాలే...

కీర్తిమతి : లేదు నాయనా లేదు...రేపన్నది రూపు లేదు ! ఇప్పుడే ఈపని జరగాలి. వెళ్ళు...వెళ్ళి పెట్టెలోని పత్రాలు తీసుకురా...(బుజ్జగించింది)

©KTBS Not to be republished

| | | |
|---|---|---|
| కొడుకు | : | అలాగేనమ్మా....(వెళ్ళి మెల్లగా పెట్టెతెరచి అందులో నుండి పత్రాలు తెచ్చి తల్లికిచ్చాడు. మూలనున్న దీపం వెలుతురులో వాటిని విప్పి, చదివింది కీర్తిమతి) |

"మహారాజశ్రీ బిజాపూరు సుల్తాను అదిల్షాగారికి, తవ విధేయుడు శిల్పాచార్యుడి నమస్కారాలు. మీరు పంపిన ధనం అందింది. మీరడిగిన విజయనగర కోట రహస్యాలు ఈ పత్రంలో రాశాను, చిత్తగించగలరు, శెలవు. మీ సేవలో శిల్పాచార్యుడు.

| | | |
|---|---|---|
| కీర్తిమతి | : | అయ్యో ! ....ఎంత ఘోరం తండ్రీ.... ! |
| కొడుకు | : | అమ్మా ఏంజరిగిందమ్మా.... ? |
| కీర్తిమతి | : | ఏంచెప్పనురా నాయనా ? .... విజయనగర కోట రహస్యాలు కాపాడవలసిన నీతండ్రి స్వామిద్రోహం, దేశద్రోహం చేస్తున్నాడురా. ఇది భరించరాని అపరాధం. హే విరూపాక్షా ! నన్ను క్షమించు తండ్రి, నన్ను క్షమించు (అక్కడున్న కత్తి అందుకుంది) |
| కొడుకు | : | (భయంతో బిగ్గరగా) అమ్మా ! కత్తెందుకు తీసుకున్నావమ్మా....అమ్మా చెప్పమ్మా.... |
| కీర్తిమతి | : | ఇంతకంటె మరోదారి లేదురా నాయనా....(ఈ శబ్దానికి శిల్పాచార్యుడు లేచాడు) |
| శిల్పాచార్యుడు | : | (భయాందోళనతో) కీర్తిమతీ.... ఆ పత్రాలెందుకు తీశావ్.... ? ఇటివ్వు (ముందుకు వచ్చాడు) |
| కీర్తిమతి | : | స్వామి ! ఈ పత్రాలు మీకివ్వలేను, క్షమించండి (ఒక్క సారిగా భర్త వైపు అడుగేసి, కత్తితో పొడిచింది.) |

©KTBS Not to be republished



©KTBS Not to be republished

శిల్పాచార్యుడు : (నేలకొరుగుతూ...) అబ్బా ! ఎంతపని చేశావు కీర్తి...భర్తనని కూడా చూడకుండా నన్నే పొడుస్తావా.. ? అబ్బా....

కీర్తిమతి : దేశద్రోహి ఎవరైనాసరే వారికిదే శిక్ష. తండ్రీ విరూపాక్షా ! విజయనగర సామ్రాజ్య రక్షణకు నేను చేసిన ఈ పనికి నన్ను క్షమించుదేవా...క్షమించు. ఏ భార్య అయినా తను ముత్తైదువుగానే కన్ను మూయాలనుకుంటుంది... అందుకే మీతోపాటు నేనూ వస్తున్నా స్వామి... (తానూ పొడుచుకుంది)

కొడుకు : అమ్మా !... ఏంటమ్మా ఇది ! నాన్నా...అమ్మా.. (ఏడవసాగాడు)

(శిల్పాచార్యుడు బాధతో మెలికలు తిరుగుతున్నాడు... శ్రీకృష్ణదేవరాయలు, తిమ్మరుసు దిగ్భ్రాంతితో వచ్చారు...)

తిమ్మరుసు : కీర్తిమతీ ! ఎంతపని చేశావమ్మా ! నీ దేశభక్తి ప్రభుభక్తి సాటిలేనివి. నీ త్యాగం మరువలేనిది తల్లీ !

కీర్తిమతి : అప్పాజీ...ఇదిగో నాబిడ్డ. తల్లిని తండ్రిని కోల్పోతున్న అనాథ. వీడికి మీరే దిక్కు. వీడిని మంచి పౌరునిగా, దేశ సేవకునిగా తీర్చిదిద్దండి.

(చేతులు జోడించి, శిల్పాచార్యుని కాళ్ళపై ప్రాణాలు విడిచింది...)

శిల్పాచార్యుడు : నన్ను మన్నించండి ప్రభూ ! (రాయల కాళ్ళపై ప్రాణాలు వదిలాడు)

కొడుకు : అమ్మా...నాన్నా......

శ్రీకృష్ణదేవరాయలు : ఏడవకు కుమారా ఏడవకు. నీతల్లి చూపిన ప్రభు భక్తి మన సామ్రాజ్యానికి భవితనిచ్చింది. ఆమె ఆత్మ శాంతించుగాక...శాంతించుగాక (పిల్లవాణ్ణి హత్తుకుని కళ్ళు మూసుకున్నాడు)

(తెర పడింది)

©KTBS Not to be republished

## అభ్యాసం

### కొత్తపదాలు - చదవండి.

అనాథ; ఏకాంతం; కడతేర్చావు; దుర్భేద్యం; దండెత్తి; దీర్ఘాలోచన; నిఘా; ప్రభుభక్తి; పత్రాలు; పౌరుడు; మందస్వరం; మందిరం; రూకలు; వేగులు; సామ్రాజ్యం; స్వీకరించు; స్వామిద్రోహం;

### అర్థాలు

దీర్ఘాలోచన = లోతుగా ఆలోచించడం; దుర్భేద్యం = జయింపలేనిది; వేగులు = రహస్యాలు సేకరించేవారు (గూఢచారులు); నిఘా = జాగ్రత్తగా పరిశీలించడం; మందస్వరం = మెల్లగా మాట్లాడడం (గుసగుసలు); కడతేర్చుట = చంపడం; ఏకాంత మందిరం = రహస్య విషయాలు మాట్లాడుకునే గది; దిగ్భ్రాంతి = ఆశ్చర్యం; హత్తుకొను = కౌగలించుకొను.

**వ్యతిరేక పదాలు.**

| | | |
|---|---|---|
| ఆశ | × | నిరాశ |
| కీర్తి | × | అపకీర్తి |
| దుర్భేద్యం | × | భేద్యం |

**కలిపి చదవండి.**

| | | | | |
|---|---|---|---|---|
| దీర్ఘ | + | అలోచన | = | దీర్ఘాలోచన |
| ధన | + | ఆశ | = | ధనాశ |
| శిల్ప | + | ఆచార్యుడు | = | శిల్పాచార్యుడు |

**ఒక వాక్యంలో జవాబు రాయండి.**

1. రాయలు ఏకాంత మందిరంలో ఎలావున్నారు ?
2. విజయనగర కోట శిల్పి పేరేమిటి ?
3. విజయనగరంపై ఎవరు దండెత్తాలని ఉన్నారు ?
4. శ్రీకృష్ణదేవరాయల మంత్రి పేరేమిటి ?

**ఖాళీలను సరైన జవాబుతో నింపండి.**

1. శిల్పాచార్యుని భార్య __________
2. కీర్తిమతి చేతులు జోడించి __________ కాళ్ళపై ప్రాణాలు విడిచింది.
3. కీర్తిమతి భర్తను __________ తో పొడిచింది.

©KTBS Not to be republished

**రెండు మూడు వాక్యాలలో జవాబు రాయండి**

1. శిల్పాచార్యుడు రాసిన లేఖ సారాంశం ఏమిటి ?
2. లేఖ చదివిన కీర్తిమతి కొడుకుతో ఏమనింది ?
3. రాయలు, తిమ్మరుసులా ఏకపాత్రాభినయం చేయండి.

**సొంత వాక్యాలలో రాయండి.**

1. మంచి 2. ద్రోహం 3. అపరాధం 4. దేశభక్తి


**నానార్థాలు**

1. స్వామి = భర్త, యజమాని, కుమారస్వామి
2. మార్గం = త్రోవ, ఉపాయం.

**ఇలా చేయించండి**

ఈ నాటికను పిల్లలచే అభినయింపచేయండి

ఇలాంటి నాటికలు, కథల ద్వారా విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించండి.



©KTBS Not to be republished

## పాఠం 16

# జాబు


**సామర్థ్యం**: వ్యక్తిగత లేఖలు మరియు చిన్న వ్యాసాలను స్వతంత్రంగా రాయటం

**విషయ పరిచయం**: మొక్కలు నాటడం యొక్క ప్రాముఖ్యతను, ప్రయోజనాలను ఈ లేఖ ద్వారా తెలుసుకోవచ్చు. జాబు రాసే విధానం కూడా ఇందులో తెలుపబడింది.

సామాన్యంగా లేఖరచన వ్యక్తిగత, సామాజిక జీవితాలతో ముడిపడి ఉంటుంది. ఉత్తరాలు ప్రధానంగా నాలుగు రకాలుగా ఉంటాయి.

1. వ్యక్తిగత లేఖలు
2. వ్యాపార లేఖలు
3. వ్యావహారిక లేఖలు
4. సాంఘిక లేఖలు

సాంఘిక లేఖారూపంలో ప్రత్యేకంగా విద్యార్థులకు మొక్కలు నాటే ఉద్దేశ్యం గురించి ఈ పాఠంలో చెప్పబడింది.



© KTBS Not to be republished

స్థలం: బెంగళూరు.

తేది: 12-11-2011

ప్రియమైన తేజకి,

నేను ఇక్కడ క్షేమంగా ఉన్నాను. నువ్వుకూడా క్షేమంగా ఉంటావని అనుకుంటాను. నేను శ్రద్ధగా చదువుకుంటున్నాను. అక్కడ నువ్వుకూడా బాగానే చదువుకుంటున్నావని తలుస్తాను.

ఈ నెలలో మా పాఠశాల వార్షికోత్సవం జరుపుకోబోతున్నాం. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాం.

ప్రకృతికి అందాన్నిచ్చే పూలు, పండ్లు ఇచ్చే మొక్కలను బడి, ఆసుపత్రులు, ప్రభుత్వకార్యాలయం, ఇంటి ఆవరణం, రహదారుల పక్కన, ఊరి వెలుపల, బస్టాండు దగ్గర నాటుతాం. ఇవి మనస్సుకు సంతోషాన్ని కల్గిస్తాయి మకరందానికై తేనెటీగలు, తుమ్మెదలు, రంగు రంగుల సీతాకోకచిలుకలు, పూల మొక్కలపై గాలిలో ఎగురుతూవుంటె చూడడానికి మనస్సుకెంతో హాయిని కలిగిస్తాయి. కాయలుకాసే చెట్లు ఎన్నో పక్షులకు, జంతువులకు ఆకలి తీర్చడమే కాక పక్షులకు నెలవుకూడా అవుతాయి, నీడనూఇస్తాయి. అన్నింటికీ మించి వాతావరణంలోని బొగ్గుపులుసువాయువును పీల్చుకొని, ఆమ్లజనిని అందిస్తూ ప్రకృతి సమతుల్యాన్ని కాపాడుతాయి. పరిసర మాలిన్యాన్ని అరికడతాయి. సకాలంలో వర్షాలు కురవడానికి ఎంతో సాయపడతాయి. అసలు జీవరాసులన్నింటికీ ఆహార మూలం సస్యాలే కదా !

ఇంతటి జీవనాధారమైన సస్యాలను నువ్వు కూడా నీ స్నేహితులతో కలిసి మీ ప్రాంతాలలో నాటండి. ఇతరులచేత కూడా నాటించండి. మనకెంతో మేలుచేస్తున్న ఈ ప్రకృతి మాతకు మనమివ్వగలిగే చిన్న కానుక ఇదే కదా. తప్పక ఈ కార్యక్రమం చేపట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. అక్కడ మీ

©KTBS Not to be republished

అమ్మ, నాన్న, తమ్ముడు, చెల్లెలు మరియు స్నేహితులను అందరిని అడిగినట్లు తెలుపు.

"వృక్షో రక్షతి రక్షితః".

ఇట్లు
నీ స్నేహితుడు,
ధనుష్.

చిరునామా
ధనుష్
ఇంటి నెంబరు 16/1,
వార్డు నంబరు 14,
రంగప్ప వీధి, మిల్లర్ పేట,
బళ్ళారి–583101.

©KTBS Not to be republished



# అభ్యాసం

## కొత్తపదాలు - చదవండి

ఆవరణం; ఆమ్లజని; జీవరాసులు; నెలవు; ప్రకృతి; పరిసరం; బొగ్గుపులుసు; మకరందం; మనస్సు; మాలిన్యం; వ్యక్తిగతం; వాయువు; వ్యావహారిక; సమతుల్యం; సస్యములు; సాంఘికం;

## అర్థాలు

| | | |
|---|---|---|
| హాయిగా | = | సంతోషంగా |
| మకరందం | = | పూలలోగల తియ్యని పదార్థం |
| నెలవు | = | ఆశ్రయం |
| మాలిన్యం | = | అశుభ్రత |

## వ్యతిరేక పదాలు రాయండి

ఆరోగ్యం × ________________

స్నేహితుడు × ________________

శుభ్రత × ________________

సమానం × ________________

## సూచించినట్లు రాయండి

మాదిరి: విదార్థి + లు = విద్యార్థులు

కార్యక్రమం + లు =

ఆవరణం + లు =

సస్యం + లు =

©KTBS Not to be republished

**ఒక వాక్యంలో జవాబు రాయండి.**

1. లేఖలు ఎన్నిరకాలు ?
2. పాఠశాలలో విద్యార్థులు ఏ కార్యక్రమం చేపట్టారు ?
3. పువ్వుల మీద వాలే కీటకాలు ఏవి ?
4. రాసిన లేఖను ఎక్కడ వేస్తారు ?

**మూడు నాలుగు వాక్యాలలో జవాబు రాయండి.**

1. మొక్కలను ఏఏ స్థలాల్లో నాటుతారు ?
2. మొక్కలను నాటాల్సిన అవసరాలేమిటో తెలియజేయండి.
3. మీ ఊరి జాతరకు రమ్మని మీ మిత్రునికి జాబు రాయండి.

**ఖాళీలను సరైన జవాబుతో నింపండి.**


1. తపాలా పెట్టె సాధారణంగా ______ రంగులో ఉంటుంది
2. లేఖలో కుడివైపు పైభాగాన ______ , ______ లు రాయాలి.
3. వృక్షో రక్షతి ______
4. సస్యాలు ప్రకృతి ______ కాపాడుతాయి.

**కలిపి చదవండి.**

1. జీవన + ఆధారం = జీవనాధారం
2. వార్షిక + ఉత్సవం = వార్షికోత్సవం

**ఇలా చేయండి.**

రకరకాల జాబుల నమూనాలను సేకరించండి.




©KTBS Not to be republished

## పాఠం 17

# చిట్టి కోయిల (గేయం)

**సామర్థ్యం** : సూమారు 5000 పదాలను చదివి గ్రహించడం.
**విషయ పరిచయం**: వసంత కాలంలో కోయిల ఎలా పరవశించి పోతుందో ఈ గేయంలో చెప్పబడింది.



చిట్టి కోయిల ఒకటుంది
కొమ్మ మీద కూచుంది
చూడాలిదానందం
అబ్బబ్బ చూడాలిదానందం

తొంగి తొంగి చూస్తూంది
కుహు కుహు కూస్తూంది ||2||
వినడాని కెంత హాయి
ఆ రాగం వినడానికెంత హాయి ||చిట్టి||

బుడి బుడి అడుగులు వేసింది
నడుము తిప్పుతూ నడిచింది ||2||
చూడాలి ఆ నాట్యం
అబ్బబ్బ చూడాలి ఆ నాట్యం ||చిట్టి||

©KTBS
Not to be republished



రెక్కలు విప్పి ఎగిరింది
గిర గిర గిర గిర తిరిగింది ||2||
చూడాలి దానాటలు
అమ్మమ్మా చూడాలి దానాటలు ||చిట్టి||

ఠక్కున నేలకు వాలింది
పక్కున నవ్వుతూ మురిసింది ||2||
చూడాలి ఆ హొయలు
వారేవ్వా చూడాలి ఆ హొయలు || చిట్టి||

## అభ్యాసం

### కొత్తపదాలు - చదవండి

అడుగులు; కొమ్మ; కోయిల; కూస్తుంది; ఠక్కున; నడుము; నాట్యం; హొయలు; మురిసింది; రాగం;

### ప్రాస పదాలు

ఠక్కున – పక్కున
ఎగిరింది – తిరిగింది
చూస్తూంది – కూస్తూంది

©KTBS Not to be republished

**శబ్దానుకరణ పదాలను పూర్తిచేయండి**

గిర గిర తిరగడం

సర సర ప్రాకడం

బిర బిర నడవడం

కర కర ________

పటపట ________

కిల కిల ________

గల గల ________

గడ గడ ________

**కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. కోయిల ఎలా కూస్తుంది ?
2. కోయిల ఎలా ఎక్కడ వాలింది ?
3. కోయిల వేటిని విప్పి ఎగిరింది ?
4. కోయిల గురించి మీ మాటల్లో తెల్పండి ?
5. కోయిలలో మీకు నచ్చిన గుణం ఏది ? ఎందువల్ల ?

**మాదిరిలా రాయండి.**

ఎగిరింది – ఎగరాలి

నవ్వింది –

చూసింది –

వేసింది –

కూచుంది –

©KTBS Not to be republished

**సొంత వాక్యాలలో ఉపయోగించండి.**

నాట్యం, ఠక్కున, హాయి

**కింది వాక్యాలలో క్రియాపదాలు గుర్తించండి.**

1. గిర గిర గిర తిరిగింది
2. బుడి బుడి అడుగులు వేసింది
3. కొమ్మమీద కూచుంది

**సరైన పదం గుర్తించండి.**

1. కోయల, కొయిల, కోయిల __________
2. ఠక్కున, ఠకున, టక్కున __________
3. నడము, నడుము, నెడుము __________

**జతచేసి రాయండి.**

1. కూస్తుంది – ఠక్కున నేలకు
2. నడిచింది – రెక్కలు విప్పి
3. కూచుంది – కుహూకుహూ
4. ఎగిరింది – నడుం తిప్పుతూ
5. వాలింది – కొమ్మమీద

**ఇలా చేయండి**


కోయిల గురించిన విషయాలను మీ అధ్యాపకుల సాయంతో తెలుసుకోండి.

©KTBS Not to be republished

## పాఠం 18
# చర్చావేదిక

**సామర్థ్యం**: చర్చలను విని అర్థం చేసుకోవడం, వాటిలో పాల్గొనడం.

**విషయ పరిచయం**: 'మొబైల్' గురించి ఉపయోగాలు, అనర్థాలు చర్చారూపంలో వివరించబడింది. విద్యార్థులలో సహజమైన భయాన్ని పోగొట్టి, వాక్చాతుర్యాన్ని పెంచడానికి ఇలాంటి సంభాషణలు అవసరమని ఈ పాఠంవల్ల తెలుసుకోవచ్చు.



నవంబరు 14 బాలల దినోత్సవం సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులకు పాఠశాలలో "మొబైల్ వాడుకవల్ల ఉపయోగాలు, అనర్థాలు" అన్న అంశంపై చర్చను ఏర్పాటు చేశారు. చర్చా వేదికపై ప్రధానోపాధ్యాయులు, ఎస్.డి.ఎమ్.సి అధ్యక్షులు, వేదికకు ఇరువైపులా చర్చలో పాల్గొను రెండు జట్ల విద్యార్థులు కూర్చొనివున్నారు. తక్కిన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, వేదిక ముందు భాగాన కూర్చొనివున్నారు. ప్రధానోపాధ్యాయుడు ముందుగా మాట్లాడుతూ

©KTBS Not to be republished

అందరికి స్వాగతం పలికారు. తదుపరి ఒక విద్యార్థిని ప్రార్థనా గీతం ఆలపించింది. ఉపాధ్యాయులలో ఒకరు వేదికపైకి వచ్చి.........

అధ్యాపకుడు : ఇప్పుడు మన పాఠశాల విద్యార్థులు పాల్గొనే చర్చా కార్యక్రమం ప్రారంభం కాబోతుంది. మొబైల్ వాడుక వల్ల ఉపయోగాలు, అనర్థాలు అనే అంశంపై చర్చ జరగనుంది. వేదికకు ఎడం వైపున గల మొదటి జట్టులోని విద్యార్థులు శ్రీను, మాధవి, శైలజ, "మొబైల్ వాడుకవల్ల గల ఉపయోగాలు" గురించి మాట్లాడుతారు. వేదికకు కుడి వైపున గల రెండవ జట్టు విద్యార్థులు దీప, ప్రశాంత్, గీత "మొబైల్ వాడుకవల్ల గల అనర్థాలు" గురించి మాట్లాడతారు. విద్యార్థులారా ! ఈ రెండు జట్ల వాదనలను శ్రద్ధగా వినండి. చివరన ఏ జట్టు అభిప్రాయం సరైనదో మీరే నిర్ణయించాలి. ముందుగా మొదటి జట్టులోని శ్రీను మాట్లాడుతాడు. తర్వాత రెండవ జట్టు వారు, ఇలా ఒక జట్టు తర్వాత మరొక జట్టులోని సభ్యులు మాట్లాడాలి అంటూ శ్రీనును ఆహ్వానించాడు.

శ్రీను : సభకు వందనం. మనిషి తన అవసరాల కొరకు, సౌకర్యాల కొరకు అనేక యంత్రాలు, పరికరాలు కనుగొన్నాడు. అటువంటి పరికరాలలో మొబైల్ కూడా ఒకటి. దీనివల్ల ఉపయోగాలు అన్నీ ఇన్నీ కావు. కాలు కదపకుండా ప్రపంచంలోని ఏ మూలకైనా సమాచారం చేరవేయగలదు, అందుకోగలదు, అంతటి గొప్ప సాధనం ఈ మొబైల్ ఫోను.

దీపక్ : అందరికి వందనాలు. శ్రీను చెప్పింది నేను ఒప్పుకోను. తన అవసరాలు, సౌకర్యాలకై మానవుడు ఎన్నో పరికరాలు, యంత్రాలు కనుగొన్నా, వాటివల్ల నష్టాలను గుర్తించడం లేదు. మొబైల్ వల్ల చెప్పలేనన్ని అనర్థాలు ఉన్నాయి. నేడు యువత పెడత్రోవ పట్టడానికి గలకారణాలలో మొబైల్ పాత్ర ఎక్కువే. టెర్రరిజం వ్యాప్తిచెందడంలో మొబైల్ వాడుక చాలా విస్తారమైన పాత్ర వహిస్తుంది. ఆడపిల్లలకు సందేశాలద్వారా వేధింపులు, అశ్లీలచిత్ర వీక్షణ, చిత్రీకరణ వంటి అసాంఘిక కార్యకలాపాలకు మొబైల్ ఫోనే కారణం.

©KTBS Not to be republished

మాధవి : అంటె విజ్ఞానమా వినాశనానికి కారణం. ఏమాత్రం కాదని నేనంటున్నాను. ఎక్కడో ఒకటి అర అలాంటి సంఘటనలు జరిగివుండవచ్చు. అంత మాత్రాన అదే సర్వనాశన కారణి అని ఎలా అనగలం. ఒకప్పుడు దూరపు పల్లెలేకాక పట్టణాలలోని ప్రజల మధ్య కూడా సంపర్కం లేని రోజులుండేవి కాని నేడా పరిస్థితి ఎక్కడైనావుందా ? మొబైల్ అతిసామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకొచ్చి, దూర ప్రాంతాలలోని, మారుమూల ప్రాంతాలలోని వారితో కూడా నిరంతరం మాట్లాడుకునే వీలును కల్గించి దూరాన్ని దగ్గర చేసింది ఈ మొబైల్. దీనివల్ల ఎంత సౌకర్యం కలిగింది. కాదనగలరా మీరు ?

గీత : నీ వాదననే నేను ప్రశ్నిస్తున్నాను. ప్రాచీన కాలంలో మొబైల్‌లు లేకపోయినా ఒకరితో ఒకరు సంపర్కం లేకుండా జీవించారా ? సంబంధాలు తెంచుకున్నారా ? మొబైల్‌లు లేని అప్పటి కాలంలో మనుషులు దూరంగా వున్నా, ఎన్నో రోజులకు ఒకసారి కలుసుకొని మాట్లాడుకున్నా, అభిమానం, ఆప్యాయతానురాగాలు పొంగిపొర్లేవి. మనుషులు దూరంగావున్నా మనసులు దగ్గరగా వుండేవి. కాని ఈ మొబైల్ రాక వల్ల మనుషులు కలుసుకోవడం మానేసి, ఆప్యాయత అనురాగాలకు కరువైనారు. మొబైల్‌లలో నిరంతరం మాట్లాడుకొంటూ మనుషులు దగ్గరగా ఉన్నా మనసులు దూరం అవుతున్నాయి. అంతేకాక సామాజికంగా అనేక నేరాలకు కూడా ఈ మొబైల్ ఫోను కారణం అయిందని చెప్పవచ్చు.

శైలజ : నా మిత్రులు ఎంత వింతగా మాట్లాడుతున్నారు ? మొబైల్‌వల్ల హానికలుగుతుంటే, అనర్థాలకు అదే కారణమైతే, మీరు మీ ఇంట్లో వారు మొబైల్‌ను వాడకుండా వున్నారా ? అంటే మాటలకు చేతలకు పొంతనవుండదన్న మాట. కాలాన్ని మనిషి జయంచగల్గుతున్నాడంటే, ఉన్నచోట ఉండి తన పనులు చక్కబెట్టుకుంటున్నాడనుకుంటే, ప్రత్యక్షంగా తాను లేకపోయినా తన విజయాల జైత్రయాత్ర కొనసాగిస్తున్నాడంటే అందుకు మొబైల్ ఫోన్ కారణం



©KTBS Not to be republished

అని నేను కచ్చితంగా చెప్పగలను. నేనేకాదు మీలో కూడా ఈ అభిప్రాయమే ఉంటుందని నా నమ్మకం.

ప్రశాంత్ : ఎంత మాత్రం మాకా అభిప్రాయం లేదు. నేటి విద్యార్థుల విద్యకు ఆటంకం కల్గించేది ఈ మొబైల్. యువతను చెడు మార్గంలో నడిపిస్తూ ఎంతో మంది జీవితాలను నాశనం చేస్తుందీ మొబైల్. యువత బాధ్యతాయుతంగా పెరగాల్సిన దశలో బాధ్యతలను మరపించి కాలయాపనతో మనసులు కల్మషం చేస్తుందీ మొబైల్. నిరంతరం మొబైల్ ఫోను వాడకంవల్ల చెవిపోట్లు, నరదౌర్బల్యం వంటి ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. కాబట్టి మొబైల్ ఫోను మనిషికి అనేక విధాలుగా హానికరమని నేను మరి మరి బల్లగుద్ది చెప్పగలను. ధన్యవాదాలు.

ప్రధానోపాధ్యాయుడు : విద్యార్థులారా ! ఈ చర్చను మీరంతా శ్రద్ధగా విన్నందుకు అందరికీ కృతజ్ఞతలు. ఇంతవరకూ రెండుజట్ల వాదోపవాదాలను విన్నారు కదా ! ఇక మీరే తీర్పు చెప్పాలి. ఏ జట్టు అభిప్రాయం సమంజసమైందో ఆలోచించి తీర్పు చెప్పండి.

**మీ తీర్పు రాయండి**

-----------------------------------------------

-----------------------------------------------

-----------------------------------------------

-----------------------------------------------

-----------------------------------------------

-----------------------------------------------

-----------------------------------------

©KTBS Not to be republished

# అభ్యాసం

## కొత్తపదాలు - చదవండి.

అధ్యాపకులు; అనర్థాలకు; అఘాయిత్యం; టెర్రరిజం; దౌర్బల్యం; ప్రారంభం; ప్రధానోపాధ్యాయుడు; మొబైల్; యంత్రాలు; సమాచారం

## అర్థాలు

| | | |
|---|---|---|
| పెడత్రోవ | = | చెడుమార్గం |
| టెర్రరిజం | = | భయోత్పాతం |
| సంప్కరం | = | కలయిక |
| దౌర్బల్యం | = | బలహీనత |
| అఘాయిత్యం | = | హాని లేదా కీడు |
| ప్రత్యక్షంగా | = | నేరుగా |

## ఒక వాక్యంలో జవాబు రాయండి.

1. ఏ విషయంపై చర్చ జరిగింది ?
2. ప్రధానోపాధ్యాయుడు ఎవరికి స్వాగతం పలికారు ?
3. బాలల దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకొంటారు ?
4. విద్యకు ఆటంకం కలిగించేది ఏది ?
5. వేదికకు ఎడమ వైపున ఎవరెవరు ఉన్నారు ?

## వ్యాసరూప ప్రశ్నలు

1. మొబైల్ పై దీపకు గల అభిప్రాయం ఏమిటి ?
2. శైలజ మొబైల్ వాడకాన్ని ఎలా సమర్థించింది ?

©KTBS Not to be republished

**ఇది ఏ తారీఖున జరుపుకుంటాం**

1. అంబేద్కర్ జయంతి ______________
2. గాంధీ జయంతి ______________
3. ఉపాధ్యాయ దినోత్సవం ______________
4. కార్మిక దినోత్సవం ______________

**వ్యతిరేక పదాలు రాయండి**

సహజం × ______________

ఉపయోగం × ______________

సాంఘికం × ______________

అభిమానం × ______________

సౌకర్యం × ______________

**ప్రకృతి - వికృతి**

ఆశ్చర్యము – అచ్చెరువు

అధ్భుతము – అబ్బురము

యంత్రము – జంత్రము

***


©KTBS Not to be republished

## పాఠం 19

# డా ఎ. పి. జె. అబ్దుల్ కలాం

**సామర్థ్యం**: ప్రసిద్ధ జాతీయ వ్యక్తుల జీవిత విషయాలను, సన్నివేశాలను, సంఘటలను వివరించడం.

**విషయ పరిచయం**: భారత దేశం విజ్ఞానులకు, పండితులకు, కవులకు, శాస్త్రవేత్తలకు పుట్టినిల్లు. ఎందరో పేరు మోసిన శాస్త్రవేత్తలలో ఎ. పి. జే. అబ్దుల్ కలాం గారు చెప్పుకోదగ్గవారు. వారి జీవిత విశేషాలను సంక్షిప్తంగా ఈ పాఠంలో తెలపడం జరిగింది.



అవుల్ ఫకీర్ జైనులాబ్దిన్ అబ్దుల్ కలాంగారు ఎ.పి.జె అబ్దుల్ కలామ్‌గా, మాజీ రాష్ట్రపతిగా మనందరికి తెలిసిన మహోన్నత వ్యక్తి. ఆయన తమిళనాడులోని రామేశ్వరంలో 15-10-1931న జన్మించారు. జూనులబ్దీన్, ఆషీయమ్మగార్లు కలాంగారి తల్లిదండ్రులు.

మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన కలాం, ఇంట్లో అందరికంటే చిన్నవారు. చదువుపట్ల అత్యంత శ్రద్ధ వహిస్తూ చురుగ్గా ఉండేవారు. ఆయనకు కన్నతల్లి అంటే అమితమైన ప్రేమ. ఆయనకు సంగీతం అంటే భలే ఇష్టం. భారతీయ సంగీత ప్రపంచంలో విశిష్టమైన వ్యక్తి. శ్రీమతి ఎం.ఎస్. సుబ్బలక్ష్మిగారంటె ఎంతో అభిమానం. ప్రపంచంలో అత్యున్నతమైన మానవతామూర్తి మదర్ థెరిస్సాగారంటె గౌరవం. అందువల్లనే తనకు ఈ ముగ్గురు అమ్మలంటే చాలా ఇష్టమని అంటారు. అబ్దుల్ కలాంగారు చెన్నైలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో 1958లో ఏరోనాటికల్ ఇంజనియరింగ్ చేశారు. ఇస్రోలో శాస్త్రవేత్తగా భారతదేశానికి అత్యుత్తమమైన సేవ

© KTBS Not to be republished

చేశారు. ఆయన కృషి వల్లనే భారత దేశం ఎస్. ఎల్. వి-2 (రాకెట్ లాంచ్ వాహనాలు)ను తయారు చేసుకోగలిగింది ఐ.జి.ఎం.పి.డి. అనే సమగ్ర మిసైల్, పృథ్వీక్షిపణి మిసైళ్ళ అభివృద్ధి చేశారు.

అబ్దుల్ కలాం భారత రక్షణ శాఖ మంత్రికి శాస్త్రీయ సలహాదారునిగా, రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి శాఖకు కార్యదర్శిగా 1992-1999 ప్రాంతంలో పని చేశారు. భారత ప్రభుత్వానికి సాంకేతిక సలహాదారునిగా సేవలు చేశారు. అబ్దుల్ కలాంగారు "ఇందిరాగాంధి" అవార్డు, 'పద్మభూషణ్'లతో పాటు మనదేశ అత్యున్నత అవార్డు "భారత రత్న" అవార్డును అందుకున్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఆయన గావించిన కృషి ఫలితంగా భారత రాష్ట్రపతి పదవి ఆయన్ని అలంకరించింది, 11వ భారత రాష్ట్రపతిగా ఎన్నికైన అబ్దుల్ కలాంగారు ఐదేళ్ళపాటు ఆ పదవిని అలంకరించి మన దేశానికి విశిష్టమైన సేవల్ని చేసి ఆ పదవికే వన్నె తెచ్చారు. తర్వాత కూడా ఆయన విద్యాబోధనకే తన జీవితాన్ని అంకితం చేసుకున్నారు. వైజ్ఞానిక విద్యార్థులకు విలువైన సలహాలనిస్తూ విద్యాదానం చేస్తున్న ఆదర్శ వ్యక్తి అబ్దుల్ కలాంగారు. ఈయన అనేక రచనలు కూడా చేసి, భావితరాల పరిశోధకులకు మార్గదర్శకులుగా ఉన్నారు. పరిసరాలను ప్రేమిస్తూ నిరాడంబర జీవితాన్ని గడుపుతున్న అబ్దుల్ కలాంగారు మహామనిషి,

"కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు, మహా పురుషులవుతారు" అనే మాటను సార్థకం చేసిన మహోన్నత వ్యక్తి ఎ.పి.జె అబ్దుల్ కలాంగారు.

©KTBS Not to be republished

## అభ్యాసం

**కొత్తపదాలు - చదవండి.**

ఇస్రో; ఇంజనియరింగ్; ఏరోనాటికల్; కృషి; ప్రతిభ; మిసైల్; వన్నె; విశిష్టమైన; శ్రద్ధ; శాస్త్రీయ సంగీతం.

**అర్థాలు**

ప్రతిభ = తెలివి; మార్గదర్శకులు = దారిచూపేవారు; నిరాడంబరుడు = సాధారణ జీవనం గడిపేవాడు; తరుణం = సమయం; వన్నె = గౌరవం;

**ఒక వాక్యంలో జవాబు రాయండి.**

1. అబ్దుల్ కలాం పూర్తిపేరు ఏమిటి ?
2. కలాం తల్లిదండ్రుల పేర్లేమిటి ?
3. అబ్దుల్ కలాం భారత దేశానికి ఎన్నో రాష్ట్రపతి ?
4. అబ్దుల్ కలాం ఏ సంస్థలో శాస్త్రవేత్తగా పనిచేశారు ?

**ఖాళీలను పూర్తి చేయండి.**

1. అబ్దుల్ కలాం __________ సంవత్సరంలో పుట్టారు.
2. కలాంగారికి దక్కిన అత్యున్నతమైన అవార్డు __________
3. కలాం రక్షణ, పరిశోధన మరియు అభివృద్ధి శాఖకు __________ గా పనిచేశారు

**మూడు, నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. కలాంగారికి లభించిన అవార్డులేవి ?
2. కలాంగారికి ఇష్టమైన ముగ్గురు వ్యక్తులు ఎవరు ? ఎందుకు ?

**వీటి లింగాలు తెల్పండి.**

| | | | |
|---|---|---|---|
| మిసైల్ | __________ | మదర్ థెరిస్సా | __________ |
| అబ్దుల్ కలాం | __________ | పుస్తకం | __________ |
| తల్లి | __________ | తండ్రి | __________ |

**ఇవి ఏవచనం**

| | | | |
|---|---|---|---|
| విద్యార్థులు | __________ | శాఖలు | __________ |
| మిసైల్ | __________ | రచన | __________ |

©KTBS
Not to be republished

**ప్రకృతి - వికృతి**

1. గౌరవం – గారవం   2. సంతోషము – సంతసము

3. కీర్తి – కీరితి   4. విద్య – విద్దె

**సొంత వాక్యాలలో ఉపయోగించండి**

1. పదవి, 2. శ్రద్ధ, 3. అవార్డు, 4. మార్గదర్శి

**వీటి వచనాలను మార్చి రాయండి**

గురువులు ____________

విద్యలు ____________

చెట్లు ____________

వేదిక ____________

జట్టు ____________

**పదాలు విడదీసి చదవండి.**

| | | | | |
|---|---|---|---|---|
| తలెత్తు | = | తల | + | ఎత్తు |
| ప్రధానోపాధ్యాయుడు | = | ప్రధాన | + | ఉపాధ్యాయుడు |
| వాక్చాతుర్యము | = | వాక్ | + | చాతుర్యము |

**ఇలా చేయండి.**

* భారత రాష్ట్రపతుల చిత్రాలు, వివరాలు సేకరించండి.
* జాతీయ వ్యక్తుల జీవితాలలోని ప్రముఖ ఘట్టాలను తెలుసుకోండి.
* తరగతులలో ఏదైన ఒక విషయంపై చర్చాస్పర్ధను ఏర్పాటు చేసి, భాషణ నైపుణ్యాన్ని పెంచండి.

* * *


©KTBS Not to be republished

# పాఠం ౨౦

# బుద్ధి బలం

**సామర్థ్యం**: పాఠంలోని విషయాలను చదివి తార్కికంగా తీర్మానించడం (అలా అయితే, అలాకాక పోతే)

**విషయపరిచయం**: సమయస్ఫూర్తి, బుద్ధిబలం గలవారు ఎటువంటి క్లిష్ట సమయాలలోనైనా సులభంగా తప్పించుకోగలరు అనడానికి ఉదాహరణము ఈ పాఠం.



© TTBS Not to be republished


కోతి వసించెను చెట్టు మీద – మొసలి వసించె నీటిలోన

పండ్లు కోసి కోతి వేసె – తింటు మొసలి చెలిమి చేసె

మిత్రుడిచ్చెడి పండ్లు కొన్ని – మొసలి పెట్టెను ఇంతికి

పండ్లు తిన్న మొసలి ఇంతి – చేటు తలపు తలచె ఇట్లు

చెట్టు పండ్లె ఇంత తియ్యన – వాటి తినెడి కోతి గుండె కమ్మన
తెచ్చి పెట్టుము కోతి డెందము – ఒట్టు పెట్టెను మొసలి పెండ్లము
విన్న మకరము చిన్నబోయెను – గట్టు చేరను చింతగుండెను
దిగులుగుండెడి హితును చూచి – ఇట్లు అడిగెను పిలచి కోతి
చింత ఏలనో మిత్రమా – నాకు తెలియగ జెప్పుమా
పండ్లు తిన్న నాదు ఇంతి – నీదుతోడ కూడి రమ్మనె
నేను జూడ వృక్షవాసిని – నీవు జూడ జలచరానివి
ఎట్లురాగల నీదు ఇంటికి – వీలుపడునా నాదు వంటికి
నిజమె కాదననో నేస్తము – అయిన కలదొకుపాయము
ఎక్కి కూర్చొను నాదు వీపున – చక్క దింపెద మాదు గృహమున
అటులె చేసెను వానరం – నీట సాగెను మకరం



© KTBS
Not to be republished

| | | |
|---|---|---|
| యేటి మధ్యన నిలచి మొసలి | – | తెలిపె తనింతి మనోగతి |
| విస్తుబోయెను విన్న కోతి | – | స్తబ్ధమైనది దేహగతి |
| అయినను తక్కున తేరుకున్నది | – | ఉపాయమొకటి అల్లుకున్నది |
| అయ్యో అదెంతటి చిన్నకోరిక | – | మున్నె తెలిపిన తెస్తుంటి తప్పక |
| జారిపోవును ఎగురునపుడని | – | గుండె దాచితి చెట్టుకొమ్మని |
| త్వరగ మరలుము మాను వరకు | – | గుండె తెచ్చెద నా చెల్లి కొరకు |
| మొసలి నిజమని చేరె గట్టు | – | కోతి ఉరుకున ఎక్కె చెట్టు |
| చెలిమి మరచి చెరవదలచిన | – | నీదు చెలిమికి ఇపుడె చెల్లని |
| బుద్ధి బలముతో నెగ్గె కోతి | – | ఎద్దీ దొరకక చనె మందమతి |

## అభ్యాసం

**కొత్త పదాలు-చదవండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఇంతి | ఉరుకున | ఎద్దీ | వసించె | కమ్మన | కూడి |
| గట్టు | చెలిమి | చింత | చెల్లు | జలచరం | తక్కున |
| దేహగతి | నేస్తము | మందమతి | మాను | మనోగతి | మకరం |
| వానరం | విస్తుబోయెను | వృక్షవాసి | స్తబ్ధం | హితుడు | |

**అర్థాలు.**

వసించె = బతుకుట; చెలిమి = స్నేహం;ఇంతి = భార్య; మకరం = మొసలి; వానరం = కోతి; తక్కున = వెంటనే; వృక్షవాసి = చెట్లపై నివసించేది (కోతి); మాను = చెట్టు; జలచరం = నీటిలో నివసించేది (మొసలి); గట్టు = ఒడ్డు; విస్తుబోయెను = ఆశ్చర్యపడెను; హితుడు = మిత్రుడు; నేస్తము = స్నేహితుడు; స్తబ్ధం = కదలిక లేక; చెల్లు = సరిపోయె; ఎద్దీ = ఏదికూడా; మందమతి = బుద్ధితక్కువగల.



©KTBS Not to be republished

**ఒక వాక్యంలో జవాబు రాయండి.**

1. కోతి మొసలి ఎక్కడ నివసించేవి ?
2. మొసలి భార్య ఏమని తలచింది ?
3. మొసలి నీటి మధ్యన ఎందుకు నిలిచింది ?
4. కోతి తనగుండె ఎక్కడ దాచానని చెప్పింది ?

**ఎవరు ఎవరితో అన్నారు.**

1. చింత ఏలనో మిత్రమా, నాకు తెలియగ జెప్పుమా.
2. త్వరగ మరలుము మానుకడకు, గుండె తెచ్చెద నా చెల్లి కొరకు
3. ఎక్కి కూర్చొను నాదువీపున, చక్క దింపెద మాదు గృహమున

**ద్విత్వాక్షరాన్ని కనిపెట్టి రాయండి.**

మాదిరి: తిన్న = న్న

తియ్యన = ____________

పెట్టెను = ____________

కొమ్మని = ____________

**సంయుక్తాక్షరాన్ని కనిపెట్టి రాయండి.**

మాదిరి: పండ్లు = డ్లు

మధ్యన = ____________

కూర్చొను = ____________

మిత్రుడు = ____________

**వ్యాసరూప ప్రశ్నలు.**

1. 'బుద్ధి బలం' కథను మీ మాటల్లో రాయండి.
2. ఈ పాఠంలోని మొదటి 10 వరుసలు రాయండి.
3. కోతి–మొసలిలాగ అభినయించండి.

© KTBS Not to be republished

4. కోతికి ఉపాయం రాకపోయివుంటె ఏమయ్యేది ?

5. మొసలి తన భార్య కోరిక కోతికి చెప్పక ఉండివుంటె ఏమయ్యేది ?

**కింది వాక్యాలలో క్రియా పదాలను గుర్తించండి.**

మాదిరి: ఎట్లు రాగల నీదు ఇంటికి

1. కోతి పరుగెత్తెను చెట్టు కడకు
2. నీటి మధ్యన నిలచి మొసలి
3. పండ్లు తిన్న నాదు ఇంతి.

**వ్యతిరేక పదాలు.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. తీపు | × | చేదు | 2. చెడు | × | మంచి |
| 3. రావడం | × | పోవడం | 4. నిజము | × | అబద్ధం |

**నానార్థములు**

చింత = విచారము, ఒకచెట్టు

**ప్రాస పదాలు**

చెట్టు – గట్టు

కోతి – గతి

ఇలాంటివి మరికొన్ని గుర్తించి రాయండి.

**ప్రకృతి - వికృతి**

స్నేహము – నెయ్యము

గృహము – గీము

**ఇలా చేయండి.**

* నీటిలో నివసించే జీవులను పట్టీ చేయండి.

* గుడ్లు పెట్టె జీవులను కొన్ని పట్టీ చేయండి.

* * *

©KTBS Not to be republished

## పాఠం 21

# ఆరోగ్యమే మహాభాగ్యం

– తేజస్విని

**సామర్థ్యం**: సరళమైన క్రియాత్మక వ్యాకరణ నియమాలను అర్థం చేసుకుని వాటిని రాతలో ఉపయోగించడం.

**విషయ పరిచయం**: మనిషికి ఆరోగ్యం కంటే మించినది మరొకటి లేదని తెలియజెప్పే చిన్న ప్రయత్నం ఈ పాఠం.



©KTBS Not to be republished

సీనయ్య, జానయ్య చిన్ననాటి స్నేహితులు. దగ్గరి దగ్గరిపల్లెల్లో నివసించేవారు. ఇద్దరికి చెరో పది ఎకరాల పొలం ఉంది. కాని వర్షాలు సమయానికి రాక వ్యవసాయానికి నోచుకోలేక బంజరు భూములయ్యాయి. ఇద్దరూ వ్యవసాయ కూలీలయ్యారు.

జానయ్య ఊరు పట్టణానికి దగ్గర్లో, సీనయ్య ఊరు కొంత దూరంలో ఉండేవి. పారిశ్రామిక ప్రగతి, నగరీకరణం వల్ల పొలాలకు మంచి బేరాలు వచ్చాయి. అందరూ పొలాలు అమ్ముకోసాగారు. మన పొలాలు కూడా అమ్ముకుందాం. కోట్లరూపాయలు వస్తాయి. ఎలాగూ మనవి బంజరు భూములేకదా ? వాటివల్ల మనకెలాగూ ఉపయోగంలేదు. కష్టపడకుండా రెండుతరాలు కూర్చుని తినొచ్చు అన్నాడు జానయ్య సీనయ్యతో. నిజమేరా కాని తాతలు సంపాదించిన పొలం అమ్మడానికి నామనసు ఒప్పుకోవడం లేదు అన్నాడు సీనయ్య. తాతలే పోయాక వారి భూములు ఉండి ఏంలాభం ? ఇప్పుడు అమ్మితేకదరా లాభం. గింజ పండని మన బంజరు భూములు ఉన్నా ఒకటే, లేకున్నా ఒకటే. డబ్బుంటేనె గదరా మనిషికి విలువ, గౌరవం. డబ్బేరా మనిషికి మహాభాగ్యం "ధనంమూలం ఇదం జగత్" అన్నమాట తెలుసు కదా ! నేను మాత్రం పొలం అమ్ముతున్నాను, నామాట విని నువ్వు పొలం అమ్మి సొమ్ము చేసుకో, లేకపోతే ఏదో ఒక రోజు "ఒరే జానయ్య ఓ వంద రూపాయలు ఇవ్వరా" అంటూ అప్పుకోసం నాదగ్గరికొస్తావు గుర్తుంచుకో అని వెళ్ళిపోయాడు జానయ్య.

మిత్రుడి మాటలకు చాలా బాధపడ్డాడు సీనయ్య, అయినా తమ పెద్దలు సంపాదించిన పొలం అమ్మదలచుకోలేదు.

జానయ్య మాత్రం తన పదెకరాల పొలాన్ని కోట్లకు అమ్ముకుని కోటీశ్వరుడయ్యాడు, సీనయ్యను మరచిపోయాడు. జానయ్య ఊర్లో ఓపరిశ్రమ, అనేక ఇళ్ళు వెలిశాయి. పచ్చగా ఒక చెట్టుకూడా కనబడకుండా అంతరించి పోయాయి.

సీనయ్యకు ఏంచేయాలో తెలియక అలాగే ఉండగా, ఆఊరి టీచరు దగ్గర్లోని బ్యాంకువారితో మాట్లాడి, సీనయ్య భూమిని తనఖా పెట్టించి కొంత డబ్బు ఇప్పించాడు. పొలంలో బోరు వేసుకున్నాడు సీనయ్య. అదృష్టంకొద్దీ నీళ్ళు బాగానే పడ్డాయి. కొన్ని పాడి ఆవులు కొనుక్కున్నాడు. తన బంజరు భూమిలో కొంత మేర పశువులకు పచ్చిక, తక్కిన పొలంలో రకరకాల కూరగాయలు, మామిడి, కొబ్బరిచెట్లు వేశాడు. అంతేగాదు తన బోరు నుండి చుట్టుప్రక్కల గల పొలాలవారికి నీరిచ్చాడు. వారు కూడా సీనయ్యలా పంటలు వేసుకున్నారు. కాలగర్భంలో 10 సంవత్సరాలు గడిచాయి.

పరిశ్రమ వదిలే విషవాయువులు, సాగిపోని మురికినీటి వలన, చెట్లు లేక మంచి గాలి కరువై జానయ్య ఊరి, దరిదాపుల జనులు అనేక రోగాలకు గురైనారు. జానయ్యకు కూడా శ్యాసకోశ సంబంధిత వ్యాధిసోకింది. లక్షల

©KTBS Not to be republished

కొద్ది డబ్బు ఖర్చు చేసినా వ్యాధి నయంకాలేదు, సరికదా డబ్బు మాత్రం హారతి కర్పూరంలా కరిగి పోసాగింది. "రోజుకో రాయి తీస్తే కొండలయినా కరుగుతాయి మరి". మిగిలిన డబ్బును ఇద్దరు కొడుకులు పంచుకుని చెరోదారి చూసుకున్నారు. చేతిలో చిల్లిగవ్వ లేక, ఆదరించేవారు కరువై దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు జానయ్య.

సీనయ్య బోరు నీటి పుణ్యమా అని ఊరు ఊరంతా పంటలు పండించుకుంటున్నారు. ఆ వూరి టీచరు సలహా మేరకు అందరూ సేంద్రీయ ఎరువులే వాడటం వల్ల అధిక దిగుబడి పొందుతున్నారు. అంతేకాదు దగ్గర్లోని రైతు బజారులో అమ్మేడి నాణ్యమైన వీరి సరుకులకు మంచి పేరు వచ్చింది. సీనయ్య ఆదర్శ రైతయ్యాడు, అతని బంజరు భూమి బంగరు భూమిగా మారింది.

ఆ రోజు జూన్ 5, ప్రపంచ పర్యావరణ దినోత్సవం. దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటే కార్యక్రమం ముగించి, రోగులందరికి పాలు, తన పొలంలో పండిన పండ్లు పంచడానికి తన వారితో లోనికెళ్ళాడు సీనయ్య. అలా పంచుతుండగా తనను చూసి ముఖం చాటేసిన ఒక రోగి దగ్గరికెళ్ళాడు సీనయ్య. బక్కచిక్కిన శరీరం, మాసిన బట్టలు, వాడిపోయిన ముఖం, పెరిగిన గడ్డంతో ఉన్నా, వాడుతన చిన్ననాటి మిత్రుడు జానయ్య అని గుర్తించాడు సీనయ్య. జరిగిన విషయమంతా తెలుసుకున్నాడు. జానయ్య స్థితికి ఎంతో నొచ్చుకుని బలవంతంగా తనతో తీసుకెళ్ళాడు సీనయ్య.



©KTBS Not to be republished

పదేళ్ళముందు ఊరిలా లేదు సీనయ్య ఊరు. ఎక్కడ చూసినా చెట్లే అదొక వనసీమగా అనిపించింది జానయ్యకు. పాడి పంటలతో ఊరంతా కళకళలాడుతూవుంది.

అదే పాత ఇల్లు.... అదే సీనయ్య అతనిలో ఏ మార్పులేదు. నలుగురు కొడుకులు కోడళ్ళు, వారి పిల్లల్తో ఇళ్ళంతా స్వర్గంలా ఉంది. నలుగురు కొడుకులు ఉమ్మడిగానే జీవిస్తున్నారు. ఎవరిలోనూ జానయ్య కొత్తవాడన్న అభిప్రాయం లేకపోగా సీనయ్యకు గౌరవం, అభిమానం చూపారు. ఆ ఆదరాభిమానాలే జానయ్యను మళ్ళీ మామూలు మనిషిగా చేశాయి. వారం తిరక్కుండానే జానయ్య ఆరోగ్యం కుదుటపడసాగింది. నెలతిరక్కుండానే పూర్తిగా కోలుకున్నాడు.

పదేళ్ళ క్రితం సీనయ్యతో తానన్న మాటలు తన చెవిలో మారు మోగాయి జానయ్యకు. కళ్ళు చెమ్మగిల్లాయి. ఇంతలో సీనయ్య వచ్చాడు. ఒరే సీనయ్య, మనిషికి డబ్బే గొప్ప భాగ్యం అనుకున్నాను, నా ఊహ తప్పురా ! మనిషికి "ఆరోగ్యమే మహాభాగ్యం" ఆరోగ్యవంతుడే గొప్ప భాగ్యవంతుడురా ! అని పశ్చాత్తాప పడ్డాడు జానయ్య. నువ్వు పూర్తిగా ఆరోగ్యవంతుడయ్యావు నాకదే చాలు అంటూ జానయ్యను కౌగలించుకున్నాడు సీనయ్య.

"వృక్షో రక్షతి రక్షితః"

"ఆరోగ్యవంతుడే ఐశ్వర్యవంతుడు" "ఆరోగ్యమే మహాభాగ్యం"

## అభ్యాసం

**కొత్తపదాలు-చదవండి.**

ఆదరాభిమానాలు; ఆదర్శరైతు; ఎరువులు; కౌగిలింత; కోటీశ్వరుడు; చిల్లిగవ్వ; తరాలు; తనఖా; దిగుబడి; నొచ్చుకోవడం; నాణ్యమైన; పరిశ్రమ; పర్యావరణం; బంజరు భూమి; బ్యాంకు; భాగ్యవంతుడు; బక్కచిక్కిన; రైతుబజారు; విషవాయువులు; వెలిశాయి; వ్యవసాయం; శ్వాసకోశ; సంబంధిత; సేంద్రియ.

**అర్థాలు.**

బంజరు భూమి = పంటలు పండని నేల; బక్కచిక్కిన = చాలా సన్నని; తనఖా = తాకట్టు ; నొచ్చుకోవడం = బాధపడడం; సేంద్రియ ఎరువులు = పశువులపేడ, చెట్ల ఆకులతో ఏర్పడు ఎరువు; నాణ్యమైన = మంచి గుణంగల; పర్యావరణం = పరిసరం.



©KTBS Not to be republished

**ఒక వాక్యంలో జవాబులు రాయండి.**

1. ఈ కథలోని రెండు ప్రముఖ పాత్రలేవి ?
2. సీనయ్యకు ఎంత మంది కొడుకులు ?
3. సీనయ్యకు బ్యాంక్‌లో అప్పు తీసిచ్చినదెవరు ?
4. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏరోజు ?

**మూడు, నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి**

1. పొలం అమ్మాలని జానయ్య సీనయ్యతో ఏమన్నాడు ?
2. జానయ్య ప్రభుత్వ ఆసుపత్రిలో ఎందుకు చేరాడు ?
3. సీనయ్య జానయ్యను ఎప్పుడు గుర్తుబట్టాడు ?

**కింది సందర్భాలు తెలపండి.**

1. ఓ వంద రూపాయలు ఇవ్వరా అని అప్పుకోసం నాదగ్గరికొస్తావు.
2. మనిషికి ఆరోగ్యమే మహాభాగ్యం.
3. నువ్వు పూర్తిగా ఆరోగ్యవంతుడయ్యావు నాకదే చాలు.

**వీటిని వివరించండి**

1. "ధనం మూలం ఇదం జగత్"
2. "రోజుకో రాయి తీస్తే కొండలయినా కరుగుతాయి మరి".

**ఖాళీలను సరైన జవాబుతో నింపండి.**

1. సీనయ్యకు ______________ ఎకరాల పొలం ఉంది
2. సీనయ్య జానయ్యలు ______________స్నేహితులు.
3. జానయ్య తన పొలం ______________రూ లకు అమ్ముకున్నాడు.
4. సీనయ్య తన పంటను ______________లో అమ్మేవాడు.
5. జానయ్య నెల తిరక్కుండానే ______________గా కోలుకున్నాడు.

©KTBS Not to be republished

**తెలుసుకోండి.**

విశ్వ ఏడ్స్ దినోత్సవం – డిసెంబర్ 1వ తారీఖు

ప్రపంచ భూమి దినోత్సవం– ఏప్రిల్ 22

**సొంత వాక్యాలు ఉపయోగించి రాయండి**

1. పశ్చాత్తాపం 2. తనఖా 3. కరువు
4. నాణ్యమైన 5. చిల్లిగవ్వ 6. కోటీశ్వరుడు

**నానార్థాలు**

1. గ్రామము = ఊరు, సమూహము

2 దిక్కు = దిశ, ఆధారము

**విడదీసి చదవండి**

ఆదరాభిమానాలు = ఆదర + అభిమానాలు

**వ్యతిరేక పదాలు రాయండి**

మిత్రుడు ×

లాభం ×

అభిమానం ×

**ఈ క్రియాపదాలతో వాక్యాలు రాయండి**

మాదిరి : ఎగరడం – పక్షులు ఆకాశంలో ఎగురుతాయి.

1. ఈదడం 2. ప్రాకడం

**సరైన విరామ చిహ్నాలు వేయండి**

1. అబ్బా ఎంత పెద్ద పాము
2. ఆరోగ్యమే మహాభాగ్యం
3. జానయ్య శీనయ్య మంచి మిత్రులు
4. రాము మీ ఇల్లెక్కడ

©KTBS Not to be republished

# పద పట్టిక

**అ**

అలికిడి
అమ్మమ్మ
అభ్యుదయం
ఆచరణలు
ఆకతాయి
అంతర్జలం
అతిథి
అవని
అంబరం
అనాథ
అడుగులు
అధ్యాపకుడు
అనర్థాలు
అద్వాన్నం
అఘాయిత్యం

**ఆ**

ఆంతర్యం
ఆరోగ్యదాయకం
ఆవలి
ఆవిష్కరించు
ఆర్థిక
ఆకలిదప్పులు
ఆవరణం
ఆమ్లజని
ఆదరాభిమానాలు
ఆదర్శరైతు

**ఇ**

ఉరకలు
ఉధృతం
ఉగ్రరూతలూగించు
ఉధృతంగా
ఇంద్రజాలం
ఇంద్రధనుస్సు
ఇస్రో
ఇంజినీయరు
ఇంతి

**ఉ**

ఊరింది
ఊరు
ఉరుకున
ఉత్తరాలు
ఉద్దేశ్యం

**ఎ**

ఎరుగుదును
ఎందుకు
ఏరోనాటికల్
ఎద్ది
ఎగిరింది
ఎంతపని
ఎరుగజాలం

**ఏ**

ఏడురంగులు
ఏరీతి

**ఒ**

ఒడ్డు

**ఓ**

ఓర్పు

**క**

కళ్ళతో
కలుగు
కళ్ళుగప్పి
కబురు
కనకగర్భం
కర్తవ్యం
కళ్యాణం
కృప
కండరాలు
కేంద్రీకరించు
కంఠధ్వని
కళారూపం
కాలక్షేపం
కాంతి
కన్నడదేశం
కొరివి
కొద్దిపాటి
కడతేర్చావు
కోయిల
కొమ్మ
కూస్తుంది
కమ్మన
కృషి
కోటీశ్వరుడు
కౌగిలింత

**ఖ**

ఖండం
ఖ్యాతి
ఖండాంతరాలు

**గ**

గచ్చకాయ
గడ
గుజ్జు
గుంజుకోవడం
గోలగోల
గౌరవం
గర్జించు
గట్టు
గాండీవం

**చ**

చిల్లు
చల్లగ
చిన్నప్రేగులు
చిన్ముద్ర
చతురోక్తులు
చెలిమి
చింత
చెల్లు
చిల్లిగవ్వ

**జ**

జుర్రింది
జొల్లు
జున్ను
జలధి
జీవం
జాగింగ్
జలచరం
జాగింగ్
జానపదం
జీవనగంగ
జీవరాశులు

**ట**

టెర్రరిజం

**ఠ**

ఠక్కున

**డ**

డ్యాము

**త**

తతంగం
తాపీగా
తుంటరి
తల్లిదండ్రి
తెనెటీగ
తెరువరి
తెగ్గు
తొడ
తరాలు
తనఖా
తపాలా పెట్టె
తొంగి
తెల్లవారుజాము
తర్వాత

**ద**

దూరింది
దొడ్డిదారి
దయచేసి
దగ్గరగా
ధనము
దేవుడు

©KTBS Not to be republished

దండెత్తి
దీర్ఘాలోచన
ధనుస్సు
దుర్భేద్యం
దేహగతి
దౌర్బల్యం

### న

నమోనమః
నాన్నంటె
నిరసన
నిర్భయుడవై
నీటమునిగిన
నెలకొన్న
నకనక
నడుమ
నామం
నారి
నాట్యం
నింగి
నిఘా
నెలవు
నేస్తం
నొచ్చుకోవడం
నాణ్యమైన

### ప

పరిహారం
పతంజలి
పకపక
ప్రభుత్వం
ఫిర్యాదు
పీఠం
పూసగ్రుచ్చు
ప్రాథేయపడు
పెందలాడే
పూటకూళ్ళు
పాపాలు
పౌరులు
ప్రభుత్వం
ప్రాణదాత
పూర్వపుణ్యం
ప్రతిష్ఠాత్మక
పరోపకారం
పరిశ్రమ
పర్యావరణం
పౌరలు
ప్రతిభ
ప్రాణత్యాగం
ప్రాచీనకాలం
ప్రాచుర్యం
ప్రేక్షకులు
ప్రభుభక్తి
పత్రాలు
పౌరుడు
ప్రకృతి
ప్రారంభం
ప్రధానోపాధ్యాయుడు
పొట్టకూటికోసం
పోగుచేసి
ప్రసక్తి

### ఫ

ఫౌండేషన్

### బ

బక్కచిక్కిన
బ్యాంకు
బొగ్గుపులుసు
వాయువు
బంజరు భూమి

### భ

భావితరాలు
బాధితురాలు
భాగ్యవంతుడు
భూస్థలి
భూమిభారతి
భారతం

### మ

మహర్షి
మహాప్రస్థానం
మానసికంగా
మడమ
మార్కెట్
మందులషాపు
మనవరాలు
మనవడు
మనకబారు
మందిరం
మంద్రస్వరం
మకరందం
మందమతి
మనోగతి
మకరం
మనస్సు
మాను
మేఘాలు
మాలిన్యం
మురిసింది

### య

యుద్ధవాతావరణం
యోగబలం
యోగాసనాలు
యంత్రాలు

### ర

రక్తపోటు
రాగం
రాయలసీమ
రూకలు
రైతుబజారు

### వ

వర్తకులు
వెన్న
వ్యాయామం
వ్యాపారులు
వణికిపోతు
వన్నె
వంక
వర్షం
వాగు
వసించెను
వ్యర్థం
విసుగుచెందు
విల్లు
వేగులు
వ్యక్తిగతం
వాయువు
వ్యావహారిక
విశిష్టమైన
వానరం
విస్తుబోయెను
వృక్షవాసి
విషవాయువులు
వెలిసాయి
వ్యవసాయం
వృత్తాంతం

### శ

శరీరం
శాస్త్రాలు
శిథిలీకరణం
శూన్యం
శ్రద్ధ
శాస్త్రీయం
శ్వాసకోశం
శైలజ

### స

సమ్మె
స్థంభించు
స్వర్గఖండం
సాయం
స్నో
సమతుల్యం
సంగీతం
సస్యములు
సమాచారం
సంకల్పం
సాక్షాత్తు
సాహిత్యం
సూత్రధారుడు
సమాహారకళ
సామ్రాజ్యం
స్వీకరించు
స్వామిద్రోహం
సాంఘికం
స్థబ్దం
సేంద్రియం

### హ

హరించు
హేళనగా
హలం
హాస్యపాత్రలు
హితుడు
హాయలు

©KTBS
Not to be republished